# కాళేశ్వరంపై బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు

**జగిత్యాల ,మనసాక్షి:** కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరక్కుండా బీఆర్ఎస్, బీజేపీలు ఒక్కటవుతున్నాయని, ఇందులోఅధికారుల పాత్ర కూడా ఉందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిఅన్నారు. అందుకే విచారణ జరక్కుండా సిబిఐ విచారణ జరగాలని బిజెపి సన్నాయి నొక్కులు నొక్కుతోందని అన్నారు. విచారణను బిజెపి కూడా జీర్ణించుకోలేక పోతోందని అన్నారు. ఇఎన్సి ముందుగా మురళీధర్ రావును తక్షణమే బాధ్యతల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరంపై న్యాయ విచారణను అడ్డుకునేందుకు బీఆర్ఎస్, బీజేపీలు ఏకం అవుతు న్నాయని అన్నారు. సీబీఐ విచారణ కన్నా.. న్యాయ విచారణ గొప్పదని అన్నారు. అందుకే పారదర్శకంగా విచారణ జరిపేందుకే...జ్యూడిషియల్ ఎంక్వైరీ వేస్తున్నామని జీవన్ రెడ్డి అన్నారు. కాలేశ్వరం,యాదాద్రి, మిషన్ భగీరథలో 50వేల కోట్లకు మించి అవినీతి జరిగిందని జీవన్ రెడ్డి ఆరోపించారు. న్యాయ విచారణను కాళేశ్వరానికే పరిమితం చేయొద్దు..యాదాద్రి,
మిషన్ భగీరథ, భూ కేటాయింపులపై కూడా న్యాయ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. బీసీ బంధు, మైనారిటీ బంధు ఇవ్వలేదని అందుకే ఓడగొట్టారన్నారు. కేసీఆర్ లక్ష కోట్ల అవినీతిలో కాళేశ్వరం ఒక భాగం మాత్రమేనన్నారు. తెలంగాణ పదాన్ని చెరిపేసింది.. ఉద్యమ లక్ష్యాలను నీరుగార్చిందే కేసీఆర్ అని మండిపడ్డారు జీవన్ రెడ్డి. పార్టీ పేరులో తెలంగాణను తొలగించిన కేటీఆర్, కేసీఆర్.. కాంగ్రెస్ పై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు.

# కరోనకు ముందు జాగ్రత్తే మందు

**న్యూఢిల్లీ ,మనసాక్షి:** కరోనా విషయంలో శాస్త్రవేత్తల వివరాలు ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నాయి. జెఎన్-1పెద్దగా ప్రమాదకారి కాదని శాస్త్రవేత్తలు అంటున్నా అది విస్తరిస్తూనే ఉంది. ఈ క్రమంలో ఏది నిజమన్నది ఇప్పుడు ప్రజల్లో మరింత ఆందోళనకు గురి చేస్తోంది. కొత్త వేరియంట్ తీవ్రత పెరిగింది. దేశవ్యాప్తంగా కేసులు పెరుగుతున్నాయి. మరోవైపు కరోనా కేసులు కూడా గతంలో ఎప్పుడూ లేనంతగా పెరుగుతున్నాయి. వందల్లో కేసుల నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ వేరియంట్ కారణంగా లక్షణాలు స్వల్పంగా ఉన్నప్పటికీ వైరస్ను లైట్ తీసుకోవద్దని వైద్య నిపుణులు హెచ్చరిస్తు న్నారు. కొవిడ్ కొత్త వేరియంట్ ఒక్కో దేశంలో ఒక్కో ఉండొచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ గతంలోనే హెచ్చరించింది. వేరియంట్ బయటపడినప్పటికీ మరణాల రేటు తక్కువగానే ఉంటుందని తెలిపారు. అయితే అన్నిచోట్ల ఇదే తరహాలో ఉంటుందని భావించలేమని వెల్లడించారు. గతంలో ఎన్నడూలేనంతగా సాంక్రమిక శక్తి కనిపిస్తోందని పేర్కొన్నారు. కేరళలో కేసులు గణనీయంగా పెరుగుతున్నాయని.. హాస్పిటల్స్లో చేరే పరిస్థితులు కూడా ఎక్కువగానే ఉన్నట్లు ఆయన పేర్కొంటున్నారు. పాత వేరియంట్లు తీవ్రమైన న్యుమోనియాకు దారితీసి ఊపిరితిత్తుల పనితీరుపై ప్రభావం చూపగా.. కొత్త వేయింట్ జెఎన్ -1 శ్వాస వ్యవస్థ పైభాగంలో ప్రభావం చూపుతున్నట్లు అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయని చెప్పారు. వ్యాక్సిన్
తీసుకున్నా.. నిబంధనలు పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. వాస్తవానికి కరోనా బారిన పడినప్పటికీ తీవ్ర అనారోగ్యానికి గురికాకుండా రక్షణ కల్పించేందుకే వ్యాక్సిన్లను రూపొందించారని అన్నారు. వ్యాక్సిన్ తీసుకున్నవారు కూడా కరోనా బారినపడటానికి గల కారణాలను వివరించారు. వ్యాక్సిన్ తీసుకున్నా గనుక కరోనా సోకే అవకాశం లేదనే అపోహతో చాలా మంది కరోనా నిబంధనలు పాటించడం లేదు. కరోనా బారిన పడినప్పటికీ స్వల్ప లక్షణాలే ఉండటంతో వ్యాక్సిన్లు తమ పనిని సమర్థవంతంగా నిర్వహిస్తు న్నాయని గుర్తించారు. బూస్టర్ డోసు తీసుకున్నవారికి ఇంకా మెరుగైన రక్షణ లభిస్తుందని వివరించారు. ముఖ్యంగా నగరాల్లో కొవిడ్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని.. వస్తున్న కేసుల్లో అత్యధికం ఇవేనని.. కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. అలాగని భయాందోళనలకు గురికావాల్సిన పని లేదని.. ప్రజలంతా అప్రమత్తంగా, సన్నద్ధంగా ఉండాలని సూచించింది. ముప్పును సమర్థంగా ఎదుర్కోగలమని ధీమా వ్యక్తం చేసింది. కరోనా మహమ్మారి వ్యాపించినప్పటి నుంచి తక్కువ కేసులు నమోదు కావడం ఇదే మొదటిసారి. మొత్తంగా ఇప్పుడు జెఎన్-1పై రకరకాల వాదనలు వస్తున్న తరుణంలో కేసుల సంఖ్య పెరుగుతోంది. అలాగే కరోనా కేసులు కూడా పెరుగుతున్నాయి. పండగల వేళ ప్రజలు మరింత అప్రమ త్తంగా ఉండకపోతే మరణాల సంఖ్య కూడా పెరిగే ప్రమాదం లేకపోలేదు. అజాగ్రత్తలే కొంప ముంచుతాయి.

# మహిళల ఉచిత బస్ ప్రయాణంలో ఇబ్బందులు

**హైదరాబాద్ ,మనసాక్షి:** టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికులు ఒరిజనల్ ఆధార్ ఉంటేనే అనుమతిస్తామని ఆర్టీసి మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. నకలు లేదా జిరాక్స్ కాపీలు కాకుండా ఒరిజినల్ గుర్తింపు పత్రాలు చూపించాలని సజ్జనార్ ఆదేశించారు. ఒరిజినల్ గుర్తింపు కార్డులను చూపించాలని పదేపదే చెబుతున్నప్పటికీ కొంతమంది తమ స్మార్ట్ ఫోన్ల ఫొటోకాపీలు, కలర్ జిరాక్స్లను చూపిస్తున్నారని యాజమాన్యం దృష్టికి వచ్చిందన్నారు. దీనివల్ల సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని, ప్రయాణ సమయం కూడా పెరుగుతోందని ఎక్స్లో రాసుకొచ్చారు. మహాలక్ష్మి పథకం కింద బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని తెలంగాణ మహిళలకు వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల మహిళలు మాత్రం డబ్బు చెల్లించి విధిగా టికెట్ తీసుకుని, తమకు సహకరించాలని కోరారు. అడ్రస్ ప్రూఫ్ లేని పాన్ కార్డును ఉచిత ప్రయాణానికి ఉపయోగించలేరని సజ్జనార్ పేర్కొన్నారు. ఐడీ కార్డ్లో ప్రయాణికుల స్పష్టమైన ఫొటో, వారి చిరునామా రుజువు ఉండాలని కూడా చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు ఈ పథకానికి వర్తిస్తుందన్న ఆయన.. పాన్ కార్డుకు చిరునామా లేనందున ఉచిత ప్రయాణాని కి చెల్లుబాటు కాదని ఎక్స్లో తెలిపారు. జీరో టిక్కెట్ను జారీ చేయడం ప్రాముఖ్యతపై స్పందించిన ఆయన.. జారీ చేసిన జీరో టిక్కెట్ల సంఖ్య ఆధారంగానే రాష్ట్ర ప్రభుత్వం టీఎస్ఆర్టీసీకి డబ్బు ఇస్తుందని చెప్పారు. మహిళలు జీరో టికెట్ లేకుండా ప్రయాణం చేస్తే సంస్థకు నష్టమని, కావున ప్రతి మహిళ కూడా జీరో టికెట్ తీసుకోవాలని సజ్జనార్ సూచించారు. టిక్కెట్టు తీసుకోకుండా ప్రయాణిస్తే.. చెకింగ్లో గుర్తిస్తే సిబ్బంది ఉద్యోగానికే ప్రమాద వస్తుందని.. జీరో టికెట్ తీసుకోవడానికి నిరాకరిస్తే రూ.500 జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు.

# కోడిపందాలకు రంగం సిద్దం

**భీమవరం ,మనసాక్షి:** కోడిపందాలకు వ్యతిరేకంగా పోలీసుల ప్రచార కార్యక్రమాల నేపథ్యంలో కోడి పందేలు ఉంటాయా...ఉండవా..అనే సందేహాలు నెలకొన్నాయి. అధికారులు ఎన్నిచెప్పినా పందేలు
ఆడితీరాల్సిందేనని పందెం రాయుళ్లు పంతం పట్టారు. ఉభయగోదావరి జిల్లాల్లో ఇప్పుడు పందాలపైనే అంతా ఆసక్తి చూపుతున్నారు. ఆంక్షలను కాదని ఎక్కడికక్కడ కొబ్బరి తోటల్లో రహస్య బరులు సిద్ధం చేస్తున్నారు. ఇటీవల కొన్నిచోట్ల పోలీసులు బరులపై దాడిచేసినా ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు వేగంగా చేస్తున్నారు. మరోపక్క ఎన్ని ఆంక్షలున్నా పందేలు జరగాల్సిందేని అధికార వైసీపీ నేతలు పట్టుదలగా ఉన్నారు. పోలీసుల ఆదేశాలతో పందేలు జరగకపోతే అధికార పార్టీ పరువుపోతుందని ఇప్పటికే అనేకచోట్ల ఎమ్మెల్యేలపై ఒత్తిడి తెస్తున్నారు. కీలకమైన పందేలు జరగకపోతే నియోజకవర్గంలో తలెత్తుకోలేమని, ప్రతిపక్ష పార్టీలు హేళన చేస్తాయని ఎమ్మెల్యేల వద్ద మొర పెడుతున్నారు. దీంతో క్యాడర్ అభిప్రాయాలకు అనుగుణంగా వ్యవహరించకపోతే తమ పరపతి పోతుందనే భయం ఎమ్మెల్యేలను వెన్నాడుతోంది. ఈ నేపథ్యంలో పండగ మూడు రోజులు పందేలు ఆడుకోవడానికి ఇబ్బంది రాదని, అంతా తాము.. ఒకరకంగా చెప్పాలంటే సంక్రాంతి సందడి అందరికంటే ముందే మొదలయ్యేది తూర్పులోనే.

# మున్సిపల్ కార్మికుల సమ్మె ఉధృతం

**విజయవాడ,మనసాక్షి:** సిపిఎం నేత సిహెచ్.బాబురావుతో పాటు పలువురు కార్మిక నేతలను, మహిళలను పోలీసులు దౌర్జన్యంగా అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిని పోలీసులు వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. మున్సిపల్ యూనియన్ గౌరవాధ్యక్షుడు కాశీనాథ్ తదితర నాయకులు గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ కు తరలించగా, కొందరిని వన్ టౌన్ పోలీస్ స్టేషన్కు తరలించారు. అరెస్ట్ చేసిన మరికొంతమంది కార్మికులను హనుమాన్పేట కళ్యాణ మండపంలో పెట్టారు. అయినా వారి ఆందోళన కొనసాగింది. వైసీపీ ప్రభుత్వ దౌర్జన్యాన్ని నేతలు తీవ్రంగా ఖండించారు. ఆందోళన ఆపేది లేదని, కొనసాగిస్తామని నేతలు హెచ్చరించారు. కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని జరిగిన నిరసన కార్యక్రమాన్ని నిర్బంధంతో అణచవేసే చర్యలు మానుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.సమస్యల పరిష్కారం కోసం చలో కలెక్టరేట్ కి వెళ్తున్న మున్సిపల్ కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ వారికి మద్దతు తెలిపిన సిపిఎం నేతలు పి మధు, వి శ్రీనివాసరావు, సిహెచ్ బాబూరావు, తదితరులు. నిరవధిక సమ్మె 14 రోజులుగా చేస్తున్నా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడం లేదని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నంద్యాల జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు. నంద్యాల, బేతంచెర్ల, డోన్, ఆత్మకూరు, ఆళ్లగడ్డ ,నందికొట్కూరు 500 మందిపైగా మున్సిపల్ కార్మికులు ధర్నాకు దిగారు.

నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు ధర్నా చేపట్టారు. గుంటూరు జిల్లా మున్సిపల్ కార్మికుల 14వరోజు నిరవధిక సమ్మెలో భాగంగా మార్కెట్ సెంటర్ నుండి గుంటూరు కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మునిసిపల్ కార్మికులు భైఠాయించారు. శానిటేషన్ వర్కర్ల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని సిఐటియు నాయకులు నందీశ్వర రావు డిమాండ్ చేశారు.సమస్యల పరిష్కరించాలని శానిటేషన్ వర్కర్స్ చేస్తున్న సమ్మె సోమవారం 13వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా సోమవారం పిఠాపురం నగర పంచాయతీ కార్యాలయాన్ని శానిటేషన్ వర్కర్లు ముట్టడించారు.

# లోక్ సభ ఎన్నికల్లో త్రిముఖ పోరు



**హైదరాబాద్,మనసాక్షి::** 2023 అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ సరళి పరిశీలిస్తే నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు . తెలంగాణ భవన్లో నిజామాబాద్ లోక్సభ స్థానం సన్నాహక సమావేశంలో మాట్లాడిన కేటీఆర్... కీలక వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అమలు సాధ్యం కానీ హామీలు ఇచ్చి విజయం సాధించిందని విమర్శించారు. ఇప్పుడు వాటి అమలు చేయలేక సాకులు వెతుకుతోందన్నారు. నవంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ సరళి పరిశీలిస్తే బిఆర్ఎస్ పార్టీ ఓట్ల వారిగా నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో మొదటి స్థానంలో ఉందన్నారు కేటీఆర్. కాంగ్రెస్, బీజేపీ కన్నా బీఆర్ఎస్ ముందు వరుసలో ఉందని తెలిపారు. అయితే రాజకీయ పరిణామాలు చూస్తే లోక్శభ ఎన్నికల్లో త్రిముఖ పోరు ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. అసెంబ్లీ ఫలితాలతో సంబంధం లేకుండా తెలంగాణ ప్రజల ప్రయోజనాల ప్రాతినిధ్యం కోసం గట్టిగా కష్టపడాలన్నారు కేటీఆర్. రానున్న ఎన్నికల్లో కొట్లాడితే లోక్సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. భారత రాష్ట్ర సమితికి ఎన్నికల్లో గెలుపు ఓటములు కొత్త కాదని వివరించారు.
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలవడానికి అడ్డగోలుగా ఇచ్చిన హామీల సంఖ్య 6 గ్యారంటీలు కాదని 420 హామీలని విమర్శించారు కేటీఆర్. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ పలు హామీలపైన మాట దాటేస్తోందని ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా నిరుద్యోగ భృతి ఇవ్వలేమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తప్పించు కునే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. అప్పులు, శ్వేత పత్రాల పేరుతో తప్పించుకునే డ్రామాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజల కోసం ఉద్దేశించిన అనే సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు కేటీఆర్. ఇప్పటికే నియోజకవర్గానికి 3,000 మందికి ఇచ్చిన
గృహ లక్ష్మి లబ్దిదారుల ప్రయోజనాలను పట్టించుకోకుండా ఆ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని ప్రకటించిందని తెలిపారు. దళిత బంధు లబ్దిదారుల ఎంపిక పూర్తైన తర్వాత దానిపైన స్పందించడం లేదని వెల్లడించారు. దళిత బంధు, బిసి బంధు, గృహలక్ష్మి ఇలా ఇతర సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేస్తే ఆయా లబ్దిదారులతో కలిసి బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. పేదలు, దళితులు, బీసీల ప్రయోజనాలకు దెబ్బకొట్టేలా కుట్ర చేస్తే ఊరుకోబోమన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ప్రతిరోజు ఎంతమంది రైతులకు డబ్బులు వారి ఖాతాల్లో వేశామో ప్రజలకి అధికారికంగా వివరించే వాళ్లమని తెలిపారు కేటీఆర్. కానీ రైతుబంధు డబ్బులు వేయకుండా, కాంగ్రెస్ ఇప్పుడు మభ్య పెట్టే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు.
ఈ సంక్షేమ తెలంగాణలో ప్రభుత్వ పథకానికి ప్రజలను లైన్లలో నిలబెట్టి అందించిందో ప్రజలు ఆలోచించాల న్నారు కేటీఆర్. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఇబ్బంది పెట్టేలా లైన్లో నిలబెట్టే దుస్థితికి కాంగ్రెస్ తీసుకువచ్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అస్తవ్యస్త పనితీరును, పరిపాలనను ఎప్పటికప్పుడు ఎండగట్టేలా పార్టీ శ్రేణులు పనిచేయాలన్నారు. ఎన్నికల్లో పార్టీ పని తీరుపరంగా కూడా కొన్ని మార్పు చేర్పులు అవసరం అన్నారు కేటీఆర్. పార్టీ కార్యకర్తగా ఆకాంక్షలకు అనుగుణంగా కచ్చితంగా మార్చుకుం టామని తెలిపారు. తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ కోసం ఢిల్లీలో గులాబీ జెండా ప్రాతినిధ్యం ఉండా ల్సిందేనన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడేది గతంలో ఆయన ఇప్పుడైనా భవిష్యత్తులో అయినా భారత రాష్ట్ర సమితి

# అప్పుల పేరుతో కాంగ్రెస్ కాలయాపన

**హైదరాబాద్: ,మనసాక్షి:**అప్పుల పేరుతో కాంగ్రెస్ కాలం వెళ్లదీస్తోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. సోమవారం నాడు బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ...ఆరు గ్యారెంటీలు ఎలా అమలు చేస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలని అన్నారు. వందరోజుల్లో ఎలా అమలు చేస్తారో ప్రజలకు చెప్పాలి. కొత్త ప్రభుత్వమని కాంగ్రెస్ నేతలు ప్రజలను మోసం చేయొద్దు. ప్లాన్ వివరించి ప్రజలకు భరోసా ఇవ్వాలి. అప్పు తీర్చేందుకు ప్లాన్ చెబితే పెట్టుబడులు వస్తాయి. డ్రగ్స్ కేసు తిరగదోడాలి.. ఎంత పెద్దవాళ్లు ఉన్నా బయటకు లాగాలి. కేసీఆర్ డ్రగ్స్ కేసు విషయం మాట్లాడినప్పుడు రాష్ట్రం అంతా ఊడికిపోయింది. ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరిపించాలి. ఈ కేసులు మూసివేసింది ఎవరో బయటపెట్టాలి. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ కేసు నీరు గార్చింది ఎవరు..? 317జీవో సవరిస్తారా లేదా చెప్పాలని బండి సంజయ్ పేర్కొన్నారు. గ్యాంగ్స్టర్ నయీముద్దీన్ ఎన్కౌంటర్ తర్వాత భారీగా డబ్బు బయటపడిందని అన్నారు. నయీం అక్రమంగా సంపాదించిన ఆస్తులు ఎటు పోయాయి. ఈ కేసును తవ్వితే చాలా పార్టీల్లోని నేతల బండారం బయట పడుతుందన్నారు. నయీం కేసు ఆస్థులు బయటకు వస్తే రెండు మూడు జిల్లాలు బాగుపడతాయి. కాంగ్రెస్ కాళేశ్వరంపై సీబీఐ విచారణ చేయించాలని కోరారు. సీబీఐకి ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరం ఏంటని అన్నారు. సీబీఐ విచారణ చేయించమని కిషన్రెడ్డి మాట్లాడితే గుంటనక్కల తరహాలో దాడి చేశారు. తెలంగాణ అభివృద్ధి జరగాలంటే.. సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే తెలంగాణ నుంచి అత్యధిక బీజేపీ ఎంపీలను గెలిపించాలి. మోదీని అడిగి మేము అధిక నిధులు తెప్పించుకునే అవకాశం ఉంటుంది. ఇవి ఢిల్లీ ఎన్నికలు... ఈ ఎన్నికల్లో మోదీ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలి. మాజీమంత్రి ఈటల రాజేందర్ పార్టీని నమ్మి బీజేపీలో కొనసాగుతున్నారు. ఎంతోమంది వెళ్లిపోయారు... కానీ ఈటల ఇక్కడే ఉన్నారని బండి సంజయ్ తెలిపారు. బీఆర్ఎస్ బీజేపీ ఒక్కటే ఎలా అవుతుందో చెప్పాలి. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు కలిసి ఆడుతున్న నాటకం ఇది. కాంగ్రెస్, బీఆర్ఎస్కు పది సీట్లు తగ్గితే వారు సహకరించు కునే వారు. పార్టీలోకి స్వలాభం కోసం వచ్చే వారిని స్వాగతించం. పార్టీ కోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉండే వారికి సహకరిస్తాం. బీఆర్ఎస్కు ఓటేయడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. కేటీఆర్ అహంకారంతోనే బీఆర్ఎస్ ఓడిపోయింది. పార్టీ పేరులో తెలంగాణ పేరు తొలగించిన మూర్ఖులు వీరు. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ నా ... జాతీయ పార్టీనా స్పష్టం చేయలేదు. తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ ఏనాడూ పార్లమెంట్లో మాట్లాడలేదు. బీఆర్ఎస్కు ఓటేస్తే మూసీలో ఓటేసినట్టే.బీఆర్ఎస్ పార్టీ నుంచి చాలా మంది టచ్లో ఉన్నారు. ఈ ఎన్నికలు మోదీ ఎన్నికలనీ ఎవరిని అడిగినా చెబుతారని బండి సంజయ్ పేర్కొన్నారు.



# ఆరుగ్యారెంటీల అమలుకు కేబినేట్ సబ్‌కమిటీ

**హైదరాబాద్: ,మనసాక్షి:** ఆరు గ్యారెంటీల అమలు కోసం తెలంగాణ ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. సబ్ కమిటీకి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చైర్మన్గా వ్యవహరించ నున్నారు. సభ్యులుగా మంత్రులు శ్రీధర్బాబు, పొంగులేటి శ్రీనివాస్రెడ్డి వ్యవహరించనున్నారు. ప్రజాపాల నపై సీఎం రేవంత్రెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆరు గ్యారెంటీల అమలుపై చర్చించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామిన కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వాటి అమలు కోసం సబ్ కమిటీని వేసినట్లు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, పొన్నం ప్రభాకర్ తెలిపారు. నిజమైన లబ్దిదారులకు అభయహస్తం పథకాలు అందిస్తామన్నారు. ఎన్నికల హామీకి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇదిలా ఉండగా.. డిసెంబర్ 28 నుంచి ఈ నెల 6 వరకు ప్రజాపాలనలో రాష్ట్రవ్యాప్తంగా 1,24,85,383 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఐదు పథకాల కోసం 1,05,91,636 దరఖాస్తులు రాగా, రేషన్ కార్డులు, తదితర అంశాలపై 19,92,747 దరఖాస్తులు వచ్చాయి. 16,392 పంచాయతీలు, 710 మున్సిపల్ వార్డుల్లో ప్రజాపాలన గ్రామసభలను జరిగాయి. హామీల అమలులో ఎన్నికల కోడ్ వచ్చే వరకు టైం పాస్ చెయ్యబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అభయహస్తం హామీలకు సంబంధించి 1.05 కోట్ల దరఖాస్తులు వచ్చాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ప్రతి గ్రామం నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. ప్రజాపాలనపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష ముగిసిన అనంతరం పొంగులేటి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 40 రోజుల్లో నెరవేరుస్తామని ఎక్కడా చెప్పలేదని మంత్రి స్పష్టం చేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం 30వేల మంది ఆపరేటర్లతో డేటా ఎంట్రీ వేగంగా జరుగుతోందన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కమిటీ ఛైర్మన్గా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యవహరించనున్నట్లు చెప్పారు. కమిటీ సభ్యులుగా తాను, మంత్రి శ్రీధర్బాబు ఉంటామని వివరించారు. నిజమైన లబ్దిదారులకు అభయహస్తం పథకాలు అందజేస్తామని స్పష్టం చేశారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చాం.. చేసి తీరుతామన్నారు. ఆరు పథకాల అమలుకు సబ్ కమిటీని ప్రకటించామని చెప్పారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సబ్ కమిటీ ఛైర్మన్ గా ఉంటారని చెప్పారు. ఆరు పథకాలు ప్రజలకు అందించే బాధ్యత సబ్ కమిటీదేనన్నారు. జనవరి 25 వరకు డేటా ఎంట్రీ జరుగుతుందన్నారు. నిజమైన అర్హులను గుర్తించాలనే తమ లక్ష్యమన్నారు. ప్రతిపక్షాలు విమర్శించడమే పనిగా పెట్టుకున్నాయని.. కారుకూతలు కూస్తే సహించేది లేదన్నారు. ప్రతిపక్షాలవి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయి..అసత్య ప్రచారాలను కాంగ్రెస్ సహించబోదన్నారు. ప్రజలకు ఆరు గ్యారంటీలను చేరువ చేయడం, అర్హులకు పథకాలు అందించడం కోసం ఈ కమిటీ అధ్యయనం చేయనుంది. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆరు ఐదు గ్యారంటీల కోసం దాదాపు కోటి 25 లక్షలకు పైగా మంది అప్లై చేసుకున్నారు. ప్రభుత్వం ఈ దరఖాస్తులను జనవరి 17 వరకు ఆన్ లైన్ లో ఎంట్రీ చేయనుంది.

# బిల్కిస్ బానో కేసులో సుప్రీంకోర్టు సంచలన తీర్పు

**న్యూఢిల్లీ: ,మనసాక్షి:** గుజరాత్ కు చెందిన బిల్కిస్ బానో కేసులో సుప్రీంకోర్టు సోమవారం సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసుల్లో దోషులైన 11 మందిని జైలు నుంచి ముందుగానే విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ పై విచారించిన సర్వోన్నత న్యాయస్థానం.. గుజరాత్ ప్రభుత్వ నిర్ణయాన్ని సస్పెండ్ చేసింది. ప్రభుత్వానికి క్షమాభిక్ష ఇచ్చే అధికారం లేదని స్పష్టం చేసింది. ఆ 11 మందిని 2 వారాల్లోగా జైలు అధికారుల ఎదుట లొంగిపోవాలని ఆదేశించింది. జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ లతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ అనంతరం ఈ తీర్పు ఇచ్చింది. ఈ కేసు విచారణ మహారాష్ట్రలో జరిగినందున.. దోషులకు రెమిషన్ మంజూరు చేసే అధికారం గుజరాత్ ప్రభుత్వానికి లేదని తెలిపింది. అలాగే, ఈ కేసులో రెమిషన్ కోరుతూ దోషి చేసిన విజ్ఞప్తిని పరిశీలించాలంటూ 2022 మార్చిలో సుప్రీంకోర్టు మరో బెంచ్ ఇచ్చిన ఆదేశాలపైనా తాజా ధర్మాసనం స్పందించింది. వాస్తవాలను దాచి, మోసపూరిత మార్గాల ద్వారా దోషి ఆ ఆదేశాలు పొందలేదని పేర్కొంది. గుజరాత్ అల్లర్ల సందర్భంగా 2002 సమయంలో బిల్కిస్ బానోపై అత్యాచారం చేసి, ఆమె కుటుంబసభ్యులను హతమార్చిన ఘటనలో.. 11 మంది దోషుల ముందస్తు విడుదలను సవాలు చేస్తూ గుజరాత్ ప్రభుత్వ తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది.

# రేవంత్ పాలనతో బిఆర్ఎస్ నేతల అసహనం



**హైదరాబాద్: ,మనసాక్షి:** సిఎం రేవంత్ రెడ్డి పాలనపై ఈర్ష్యపెంచుకోవడం మినహా బిఆర్ఎస్ నేతలు చేసేదేమీ లేదని సినీ నిర్మాత, కాంగ్రెస్ నేత బండ్లగణెళిశ్ మండిపడ్డారు. ముఖ్యంగా కెటిఆర్,హరీష్ రావులకు మింగుడు పడడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం నెలరోజుల పాలనపై నటుడు, సినీ నిర్మాత, కాంగ్రెస్ నేత బండ్లగణెళిశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన చాలా బాగుందని, గొప్పగా, అద్భుతంగా, ప్రజలందరూ మెచ్చుకునే విధంగా ఉందని కొనియాడారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన హైదరాబాద్, గాందీభవన్లో మీడియతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు మీడియా సమావేశంలో దారుణంగా మాట్లాడారన్నారు. అసూయ, ద్వేషంతో మాట్లాడారని, ఒక రోజు హరీష్ రావు, మరో రోజు కేటీఆర్, ఇంకో రోజు గ్యాప్ ఇచ్చి కవిత మాట్లాడతారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులు ప్రగతిపథంలో దూసుకుపోతున్నారని అన్నారు. వంద రోజుల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ నేతల పప్పులుడకవని హరీష్ రావు అన్నారని, అదే వంద రోజుల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలో బిర్యానీ, చికెన్ అన్నీ ఉడుకుతాయని బండ్ల గణెళిష్ అన్నారు. వంద రోజుల తర్వాత కాంగ్రెస్ను హరీష్ రావు ఏమీ చేయలేరని అన్నారు. నియంతృత్వ పాలనకు పాతరేసి, ప్రజాపాలన తీసుకొచ్చామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో కొన్ని లక్షల మంది మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారని, ఆరోగ్య బీమా రూ. 10 లక్షలు చేశామని, సీఎం రేవంత్ రెడ్డి నీతివంతమైన పాలన అందిస్తున్నారని బండ్ల గణెళిష్ అన్నారు. నెల రోజుల్లో ఇంత గొప్పగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేస్తుంటే.. హరీష్ రావు ఎందుకింత ఈర్ష్య పడుతున్నారని బండ్ల గణెళిష్ ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై కాంగ్రెస్ మంత్రులు దర్యాప్తు చేస్తున్నారని, డెమొక్రసీ అంటే ఏంటో కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తోందన్నారు.

# హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

**చింతపల్లి,జనవరి 7,మన సాక్షి:**



నేటి సమాజంలోని ప్రతి ఒక్కరు హిందూ ధర్మ పరిరక్షణ ను కాపాడుతుంది ముందుకు వెళ్లాలని బిజెపి జిల్లా నాయకులు ముడి గ వెంకటయ్య యాదవ్ అన్నారు. అయోధ్య రామ మందిర్ నిర్మాణ క్రమంలో భాగంగా ఈనెల 22న దేవాలయ ప్రారంభోత్సవ సందర్భంగా అయోధ్య రామ మందిరం నుండి చింతపల్లి మండలం గోడకొండ గ్రామం శ్రీ వేణుగోపాల స్వామి మందిరానికి ఆదివారం అక్షంతలు చేరుకున్నాయి. ఈ అక్షంతలను వేణుగోపాల స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలోని ప్రతి ఇంటికి ముడిగ వెంకటయ్య దంపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేస్తూ అయోధ్యలో రామ మందిర నిర్మాణం పనులు చేసేందుకు ఆయన చేసే కృషి ఆమోగమన్నారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి దైవ భక్తితో రామ మందిరం ప్రారంభోత్సవాలకు వేలాదిగా తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి వైద్యుల ప్రవీణ్ శర్మ కాశగో యాదగిరి, కడారి శివ యాదవ్ సాయిరాం, వల్లపు శ్రవణ్ గౌడ్,నవీన్ గౌడ్, ఆర్కపల్లి శివప్రసాద్, చిరుతల మదర్, పాలకూర ల శంకర్, శివగౌడ్, బోదాసుమని తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత
### - ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి,జనవరి 7,మనసాక్షి..**

దైవ చింతనతో మానసిక ప్రశాంతత పొందాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. సోమవారం దేవరకొండ మండల పరిధిలోని వైదోని వంపు గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి మీ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు గుడిలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఇలాంటి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు చేపట్టడం ఎంతో హర్షించదగ్గ విషయమని దీంతో గ్రామాలలో దైవభక్తి వెలుగు మండుతుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు పథకాలను అమలులోకి తీసుకువస్తూ ప్రతి ఒక్క నిరుపేదకు చేరే విధంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ప్రజాపాల న కార్యక్రమంలో ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తులు చేసుకునేవారు మిగిలి ఉన్నట్లయితే మండలంలోని అధికారులను సంప్రదించి దరఖాస్తులు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో దేవరకొండ ఎంపీపీ జాను యాదవ్, మల్లేపల్లి ఎంపీపీ రేఖ శ్రీధర్ రెడ్డి, పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎం డీ సిరాజ్ ఖాన్ స్థానిక సర్పంచ్ పాపమ్మ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్యా దేవేందర్ నాయక్ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, భాస్కర్ రెడ్డి, ఇందిరా, కొర్ర రామ్ సింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, నల్లగాసు విజయ్ యాదవ్ సర్పంచులు అంజయ్య ఆంజనేయులు, యాదయ్య, లక్ష్మణ్, సూర్య నాయక్, సీత్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థి బ్రహ్మం ఎంపిక

**చింతపల్లి,జనవరి 7,మన సాక్షి:**



చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక డాక్టర్ ఆలుకా జై హింద్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్ విద్యార్థి బ్రహ్మం జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బ్రహ్మం ఈనెల 8 నుండి 11వ తేదీ వరకు నిజాంబాద్ జిల్లాలో జరగనున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొననున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ బాను నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమాజంలో ఉన్నత స్థానాన్ని సంపాదించుకోగలుగుతారని వారు పేర్కొన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బ్రహ్మం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయం అన్నారు. జరగబోయే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి జూనియర్ కళాశాలకు వారి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలనన్నా రు. సందర్భంగా విద్యార్థి బ్రహ్మ%శీ% ను కళాశాల సిబ్బంది చింతపల్లి మండలం ఎంపీపీ కోడూరు భవాని పవన్ కుమార్, జడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, స్థానిక సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, కళాశాల సిబ్బంది తదితరులు ఆ విద్యార్థి కి అభినందనలు తెలియజేశారు.

## మార్కెట్ కమిటి పాలకవర్గం ను రద్దు చేయాలి

**నేలకొండపల్లి, జనవరి 8 మన సాక్షి :**



స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటి పాలకవర్గం ను వెంటనే రద్దు. చేయాలని నేలకొండపల్లి సోసైటీ డైరెక్టర్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు మైశా శంకర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు..బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఏర్పాటు చేసిన నామినేటేడ్ పోస్టులను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. కానీ మార్కెట్ కమిటి పాలకవర్గం ను కూడ వెంటనే రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వాలు మారినప్పుడు వెంటనే నైతిక బాధ్యత వహించి పాలకవర్గం రాజీనామా చేసే సాంప్రాదాయం ఉందని అన్నారు. కానీ నేటి పాలకవర్గం కు అవేమీ పట్టటం లేదని అన్నారు. నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి ని రద్దు చేయాలని కోరుతూ వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, -రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసి కోరనున్నట్లు పేర్కొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి పత్రికలు



**రంగారెడ్డి జిల్లా, ఆమనగల్లు జనవరి 08 మనసాక్షి:**

ప్రభుత్వం ప్రజలకు మధ్య వారధి పత్రికలని ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరు వేయడంలో వాటి పాత్ర కీలకమని కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు.సోమవారం ఆమనగల్లు పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మన సాక్షి పత్రికా విలేఖరి ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో మనసాక్షి దినపత్రిక ప్రజలకు ఎంతో చేరువైందన్నారు.నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ మాట్లాడుతూ రానున్న రోజులలో మనసాక్షి పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిత విజయ్,ఎంపీడీవో ఫరూక్ హుస్సేన్,కాంగ్రెస్ జిల్లా నాయకులు కృష్ణ నాయక్, మండల అధ్యక్షులు జగన్, నాయకులు అలీమ్,నాజర్, ఇతర పత్రిక విలేకరులు, అజీమ్,బోడ నరేష్, కోరే రవి, హాఫీజ్,ఖలీం,పాల్గొన్నారు.

## నల్లచెరువు గ్రామ అభివృద్ధికి తోడ్పాటును అందించాలి



**రంగారెడ్డి జిల్లా, మాడ్గుల, జనవరి 08: మన సాక్షి :**

నల్లచెరువు గ్రామ అభివృద్ధి కోసం తమ సహకారం తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కాంగ్రెస్ నాయకులు కోరారు. కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సోమవారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ప్రారంభోత్సవ కార్యక్రమంలో నల్లచెరువు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లచెరువు కాంగ్రెస్ నాయకులు రెడ్డిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే కసిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసి తమ గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గౌరవరం పద్మా రెడ్డి,కల్వకుర్తి తాలూకా అభివృద్ధి కమిటీ చైర్మన్, సుద్దపల్లి సర్పంచ్ వెంకటేశ్వర్లు గౌడ్ నల్లచెరువు కాంగ్రెస్ నాయకులు రెడ్డిరెడ్డి వెంకట్ రెడ్డి, బోదాస్ వెంకటేష్, వార్డ్ సభ్యులు కట్ట జంగయ్యపాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి వంట పాత్ర వితరణ




**నల్లగొండ , జనవరి 8, మన సాక్షి:**

పట్టణంలోని నాగార్జున కాలనీలో గల అంగన్ వాడి కేంద్రానికి అవసరమైన రైస్ కుక్కర్, చిన్న పిల్లలు కూర్చునేందుకు అవసరమైన చాపలు (మ్యాట్స్), వంట పాత్రలను సోమవారం నాడు వెంకటేశ్వర ప్యాకేజ్ అధినేత గోవిందు బాలరాజు వితరణ చేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రంలో అవసరమైన సామాగ్రి లేకపోవడం వల్ల కేంద్రానికి వస్తున్న చిన్నారులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకొని తన తల్లి గోవిందు విరమణి జ్ఞాపకార్థం అంగన్ వాడి కేంద్రానికి అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అంతర్జాతీయ అదనపు కోశాధికారి కోటగిరి రామకృష్ణ, నాయకులు తల్లం గిరీష్ కుమార్, అంగన్ వాడి సిబ్బంది మంగమ్మ తదితరులున్నారు.

## బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వ్యక్తి అరెస్ట్ కేసు నమోదు

**శంకర్‌పల్లి: జనవరి 08: మన సాక్షి**



బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వ్యక్తి అరెస్ట్ అయిన ఘటన మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం శంకర్‌పల్లి మండల పరిధి మిర్జాగూడ అనుబంధ గ్రామమైన ఇంద్రారెడ్డి నగర్ లో భూక్యా బబ్లు అనే వ్యక్తి బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నాడని పోలీసులకు సమాచారం అందింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే గ్రామంలోని అతని షాపు వద్దకు వెళ్లి అతని వద్ద ఉన్న 91 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అతడిని ఎస్సై కోటేశ్వరరావు అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.


## శత తారక ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గా ఆర్.వీ.కృష్ణ యాదవ్

**నేలకొండపల్లి, జనవరి 8 మన సాక్షి:**



శత తారక ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గా ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని బైరవునిపల్లి కి చెందిన ఆర్.వీ.కృష్ణ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బైరవునిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కుంటున్న పలు సమస్యల పై క్షేత్ర స్థాయిలో ఆందోళనలు నిర్వహించేందుకు కార్యచరణ ను రూపొందించామని పేర్కొన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించే విధంగా విద్యాన్ అనే నూతన వేదిక ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. దీని ద్వారా విద్యార్థులను ప్రోత్సాహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర కమిటి తో పాటు, జిల్లా, మండల, గ్రామ స్థాయి లో కమిటీలు త్వరలోనే వేయనున్నట్లు ప్రకటించారు. అనంతరం కార్యచరణ ను ప్రకటిస్తామని అన్నారు. ఈ.కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వాసిరెడ్డి గోపినాధ్ తదితరులు పాల్గొన్నారు.

## పాపన్న గౌడ్ విగ్రహ ధ్వంసం కేసులో పోలీసుల అదుపులో అనుమానితులు



**రంగారెడ్డి జిల్లా, మాడ్గుల ప్రతినిధి, జనవరి 08: మనసాక్షి :**

రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం అవుర్ పల్లి గ్రామంలో శనివారం రాత్రి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధ్వంసం చేసిన కేసులో నలుగురు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పాపన్న గౌడ్ విగ్రహం కేసుకు సంబంధించి ఆదివారం రాత్రి సీఐ రాజశేఖర్ కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా సోమవారం నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దర్యాప్తు ముగిసిన వెంటనే పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఆయన విలేకరులతో చెప్పారు.

## మాజీమంత్రి హరీష్ రావుకి కొత్త సంవత్సర శుభాకాంక్షలు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 8 మనసాక్షి**

మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్లు నిరుగొండ జగదీష్ గౌడ్, మంజుల గౌడ్ లు సోమవారం మాజీ మంత్రివర్యులు హరీష్ రావుకి కొత్త సంవత్సరం 2024 సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు మాజీ కార్పొరేటర్లు సోమవారం గచ్చిబౌలిలోని మాజీమంత్రి హరీష్ రావు నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## కూనంనేని సాంబశివరావు ని సత్కరించిన కామ్రేడ్ యార్లగడ్డ భాస్కరరావు




**దమ్మపేట రూరల్, జనవరి 08 మన సాక్షి :**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మొన్న జరిగినటువంటి శాసనసభ ఎన్నికల్లో. కొత్తగూడెం నియోజకవర్గం నుండి. రాష్ట్ర కార్యదర్శి. కూనంనేని సాంబశివరావు. 20వేల పైచిలుకు మెజారిటీతో గెలిచి. కమ్యూనిస్టు సత్తా ఏంటో తెలంగాణ ప్రజానీకానికి తెలియజేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ దమ్మపేట మండల సమితి తరపున. శాలువాతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ యార్లగడ్డ భాస్కరరావు. జిల్లా కౌన్సిల్ సభ్యులు. తంగెళ్ళమూడి శివకృష్ణ. మండల సహాయ కార్యదర్శి సుంకిపాక ధర్మ.ఎస్ కే జాన్ బి నక్క నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇక్కట్లు - అధికారుల నిర్లక్ష్యం

**నారాయణపేట టౌన్,జనవరి 08 మనసాక్షి**



జిల్లా కేంద్రంలో వ్యాపార సముదాయాలు చిన్న వ్యాపారులకు వ్యాపారుల సముదాయము నిర్మాణాలు పూర్తి చేసుకున్న అవి నిరుపయోగంగా మారాయి. ప్రధానంగా జిల్లా కేంద్రంలో చిరు వ్యాపారస్తులు మెయిన్ రోడ్లపై వ్యాపారాలు చేస్తూ వాహనదారులకు పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారు. ఒకవైపు పట్టణం దినదినాభివృద్ధి చెందుతున్న తరుణంలో ట్రాఫిక్ సమస్య తీరడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. చిరు వ్యాపారస్తుల కోసం గత ప్రభుత్వాలయంలో రూపాయలు 8 కోట్లు ఖర్చు చేసి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ షాపింగ్ కాంప్లెక్స్ ను ప్రారంభించిన అదే నిరుపయోగంగా మారింది అలాగే ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి ముందు వీధి వ్యాపారుల సౌకర్యార్థం శాశ్వత ప్రతిపాదికన ఇక్కడ నిర్మాణాలు చేపట్టిన ఎవరు వ్యాపారులు ఇక్కడ కూర్చోవడం లేదు. దీంతో జిల్లా కేంద్రంలో మెయిన్ రోడ్, కూరగాయ ల మార్కెట్ రోడ్, పాత గంజి చౌరస్తా లో ట్రాఫిక్ ఇబ్బందులు ప్రజలకు తప్పడం లేదు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు రోడ్లపై కూర్చుని చిరు వ్యాపారులకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లోని వ్యాపారస్తులను తరలించినట్లయితే ట్రాఫిక్ సమస్య తీరే అవకాశం ఉందని స్థానిక ప్రజలు కోరుతున్నారు కావున అధికారులు స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకొని చిరు వ్యాపారులకు రోడ్లపై కూర్చొని వ్యాపారం చేయడం వల్ల వాహనాల దుమ్ము ధూళితో వ్యాపారుల ఆరోగ్యం దెబ్బతింటుంది కావున వారి కేటాయించిన వీధి వ్యాపారుల షెడ్యూలలో వ్యాపారం చేసినట్లయితే దుమ్ము ధూళి బారి నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు ఈ వ్యాపారులకు వివరించి రోడ్లపై కూర్చోకుండా చేసినట్లయితే అధికారులు ఇటు ప్రజలకు వ్యాపారులకు మేలు చేకూరుతుంది. అలాగే కూరగాయల మార్కెట్లో 20 లక్షల రూపాయలతో మాంసాహార మటన్ మటన్ మార్కెట్ నిర్మించారు ఇక్కడ ఉన్న మటన్ వ్యాపారస్తులను చేపల, చికెన్ మార్కెట్లో తరలించారు 80 లక్షలతో కట్టిన మటన్ మార్కెట్ వృధాగా పడి ఉన్నది. చేపల మార్కెట్లో కనీస సౌకర్యాలు కూడా లేవు అని మటన్ వ్యాపా రులు వాపోయారు. చేపల మార్కెట్ సముదాయంలో ముందు భాగంలో ఉన్న మటన్ దుకాణాల వారికి మాత్రమే వ్యాపారం అవుతుందని వెనక భాగంలో ఉన్న మటన్ వ్యాపారులు తెలిపారు. కూరగాయల మార్కెట్ లో ఉన్న మటన్ మార్కెట్ లోకి వ్యాపారస్తులను తరలిస్తే సౌకర్యవంతంగా ఉంటుందని ప్రజలు తెలిపారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు చేపల మార్కెట్ సముదాయం లోనున్న మటన్ వ్యాపారస్తులను కూరగాయల మార్కెట్లో ఉన్న మటన్ మార్కెట్ సముదాయంలోకి మార్చాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## అసంఘటిత కార్మికులు ఈ శ్రమ్ పోర్టల్‌లో తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట టౌన్, జనవరి 08 మనసాక్షి :-**



అసంఘటిత రంగాలలో పని చేయుచున్న కార్మికులకు కేంద్ర కార్మిక ఉపాధి శాఖ వారి ఆధ్వరంలో ఈశ్రమ్ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి సి ఎస్ ఈ సెంటర్లో పోర్టల్ తయారు చేయడం జరిగిందని నారాయణ పేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. అందుకుగాను తేదీ: 26-1-2021 నుండి ఇప్పటివరకు 71086 అసంఘిటిత కార్మికులు వారి పేర్లు నమోదు చేసుకున్నారని, అందుకుగాను కేంద్ర ప్రభుత్వ కార్మిక మరియు ఉపాధి కేంద్రం వారు ఎక్స్ గ్రేషియా మంజూరు చేసెందుకు సంబంధిత జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అందుకుగాను నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష యూజర్ ఐడి పాస్వర్డ్ తయారు చేయడం జరిగిందని, అందుకుగాను ఈశ్రమ్ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న అసంఘటిత కార్మికుల%శీ%దరూ తేదీ. 31.3.2022 కంటే ముందు పేర్లను నమోదు చేసుకున్న వారే అర్హులని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అర్హులైన అసంఘటిత కార్మికులు నమోదు చేసుకోబడిన వారు తేదీ. 23.2.2024 లోపు దరఖాస్తులను సంబంధిత కార్మిక శాఖ కార్యాలయం నందు సమర్పించి రసీదు పొందాలని అయన సూచించారు. ఈ అవకాశాన్ని నారాయణపేట జిల్లాలోని అసంఘటిత కార్మికులు ఈ శ్రీం ద్వారా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు .ఆ దరఖాస్తులను తదుపరి మంజూరు కోసం జిల్లా కలెక్టర్ కు పంపించడం జరుగుతుందని జిల్లా కార్మిక శాఖ అధికారి రాజ్ కుమార్, తెలిపారు.

## అయ్యోద రామమందిరం అక్షింతలు ఇంటింటికి పంపిణీ



**నారాయణపేట, జనవరి 08 మన సాక్షి:-**

నారాయణపేట మండలం కోల్లంపల్లి గ్రామంలో సోమవారం ఉదయం అయోద్య నుండి వచ్చిన అక్షింతలు స్థానిక శ్రీరామ మందిరం నిర్మాణ కమీటి సభ్యుల ఆధ్వర్యంలో గ్రామంలో ప్రతి ఇంటికి రామ మందిరం అక్షింతలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయిరెడ్డి, మాజీ ఎంపిటిసి ప్రభాకర్ రెడ్డి, తమ్మళి నర్సింహులు, శేఖర్ గౌడ్ , గోపి, రఘువీర్, శంకర్ గౌడ్, వడ్డే వెంకట్రాములు, బండారి వెంకటేష్, హరి ప్రకాష్ లు పాల్గొన్నారు.

## చైనా మాంజా పట్టివేత.. విక్రేతను అరెస్టు చేసిన పోలీసులు



**శంకర్‌పల్లి: జనవరి 08: మన సాక్షి**

చైనా మాంజాను విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్ అయిన ఘటన మోకిల పోలీస్ స్టేషన్ లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు శంకర్‌పల్లి మండల పరిధి ఇంద్రారెడ్డి నగర్ లో ప్రభుత్వం నిషేదించిన చైనా మాంజాని ధరమ్ కాంత్ జైస్వాల్ అనే వ్యక్తి అమ్ముతున్నాడని పోలీసులు తెలుసుకున్నారు. అతని వద్ద 16 మాంజా ప్యాకెట్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ వ్యక్తిని ఎస్సై కోటేశ్వర్ రావు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకుడు రెడ్డి శ్రీనివాస్



**కొడంగల్ జనవరి 08 మన సాక్షి.**

కొడంగల్ నియోజకవర్గం వివిధ మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకుడు రెడ్డి శ్రీనివాస్, మద్దూర్ మండల్ అధ్యక్షుడు నర్సింలు, అనిల్ నాయక్, తదితరులు నాయకులు , తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శు భాకాంక్షలు తెలిపారు.

## అలంకారాలకు నిలయం ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో ఫలాలంకరణ సేవ

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 8 మనసాక్షి**



అలంకారాలకు నిలయం మల్కాజిగిరి ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో ధనుర్మాసోత్సవములలో భాగంగా సోమవారం శ్రీవారికి ఫలాలంకరణ సేవ నిర్వహించిన ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణ చార్యులు. ఈ అపురూప పర్వదినం సందర్భంగా దేవాలయ ప్రాంగణం మొత్తం వివిధ రకాల ఫలాలతో అద్భుతంగా అలంకరించారు. ఎండుఫలాలు, డ్రై ఫ్రూట్స్ తో స్వామివారి రూపాన్ని కనులు మిరిమిట్లు కొలిపేలా అందంగా అలంకరించిన ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణ చార్యులు. ఈ మేరకు వారు మాట్లాడుతూ స్వామివారు మన దేవాలయంలో మూడు రూపాల్లో భక్తులకు దర్శనమిస్తున్నారు. సుమారుగా 25 రకాల ఫలాలతో, 54 రకాల ఎండు ఫలాలు డ్రై ఫ్రూట్స్ తో స్వామివారు భక్తులను అనుగ్రహిస్తున్నారని, రేపు జరగబోయే శ్రీ పుష్ప యాగానికి పుష్పాలు ఇవ్వదలచిన భక్తులు ఈరోజు సాయంత్రం లోపు దేవాలయంలో అందజేస్తే స్వామివారి పుష్పయాగానికి ఉపయోగిస్తామని తెలియజేశారు. స్వామివారి కి చేస్తున్న సేవకి శ్రీవారి సేవ భక్తబృందంని శ్రీనివాసుడి కృపా కటాక్షాలు ఎల్లవేళలా కలుగుతాయని వారన్నారు. ఉదయం తిరుప్పావైసేవ, ఆరగింపు, శాత్తుముర్రై, తీర్థప్రసాద గోష్టి, ఇత్యధి కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారని, శ్రీవారి దర్శనార్థం ఉదయం నుండి దేవాలయానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారని ఆలయ ఈఓ ఏవి రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు తులసి వేంకట రమణ చార్యులు, ఆలయ క్లర్క్ సంద్ర సుధాకర్, శ్రీవారి సేవ బృందం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వాసుదేవాచారి మరణం కళాకారులకు తీరనిలోటు

**నారాయణపేటటౌన్,జనవరి 08 మనసాక్షి :-**




జిల్లా కేంద్రంలోని జవవర్ బాలకేంద్ర సీనియర్ సీతార్ విద్యార్థి సోమవారం బెంగుళూరు( కర్ణాటక) లో యాక్సిడెంట్ లో మరణించినందున బాలకేంద్ర లో సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి నివాళులు అర్పించారు. మహిపాల్ రెడ్డి, సంగనర్సింహులు, వసంత్ కుమార్ మాట్లాడుతు బాలకేంద్రంలో 10సంవత్సరాలు సీతార్ వాయిధ్యాన్ని నేర్చుకొంటూ జాతీయ స్థాయి పంజాబ్ లో పాల్గొని పేటకు గొప్ప పేరు ప్రఖ్యతులు తెచ్చారని అయన మరణం కళా కారులకు తీరని లోటని భగవంతుడు ఆయన ఆత్మ కు శాంతిని చేకూర్చి వారి కుటుంబికులకు మనో ధైర్యన్నివ్వాలని కోరారు.

## నిమ్మ స్రవంతికి టీటీడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ అందజేత



**నల్లగొండ, జనవరి 8 ,మన సాక్షి:**

నల్లగొండ పట్టణానికి చెందిన నిమ్మ స్రవంతి ట్రైన్ ద ట్రైనింగ్ వర్క్ షాప్టి టిటిడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ను అందుకున్నారు,135 బ్యాచ్ లో 30 రోజుల శిక్షణ అనంతరం రెండు రోజుల ఆఫ్లైన్ క్లాసెస్ పూర్తి చేసుకున్న సందర్భంగా సికింద్రాబాద్లోని మినర్వా గ్రాండ్ లో ఇంపాక్ట్ వ్యవస్థాపకులు గంప నాగేశ్వరరావు ఇంపాక్ట్ నామకరణం చేసిన డాక్టర్ మహేష్ చేతులు మీదుగా నల్గొండ కి చెందిన నిమ్మ స్రవంతి ఈ సర్టిఫికెట్ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 30 రోజుల లో నేర్చుకున్న జ్ఞానాన్ని సమాజానికి తన వంతు సేవ చేయడానికి అవకాశం కల్పించిన తమ మెంటర్ అయినటువంటి రాముగూడకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో సుధీర్ బంధం రావూరి, బొడ్డుపల్లి జానీ కుమార్, నాగలక్ష్మి ,శ్రీధర్, శ్రీనివాస్,రమేష్, మధుమతి, సంతోష్, దస్తగిరి మెంటర్స్ ఉన్నారు.

## ఇంటింటికి అయోధ్య రాములవారి అక్షింతలు పంపిణీ



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 8 మనసాక్షి**

కాప్రా శ్రీ శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీలో సోమవారం అయోధ్య శ్రీరామ పూజిత అక్షింతలను కాలనీలో గడపగడపకు పంపిణీ చేశారు. ఈనెల 22వ తేదీన అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్ట నూతన ఆలయ ప్రారంభోత్సవ నేపథ్యంలో శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వామివారి అక్షింతలను కాప్రా లోని పలు ప్రాంతాలతో పాటు శ్రీ శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీలో ప్రతి ఇంటి ఇంటికి అక్షింతలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు ఇందిరా, కుసుమ కుమారి, కాలనీ అధ్యక్షులు చంద్రమౌళీశ్వరరావు, ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, స్థానిక నాయకులు ఠాగూర్, శంకర్రావు, ఇంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, సుభాష్ రెడ్డి, కాలనీలోని మహిళలు రమాదేవి, సుజనా తదితరులు మహిళలు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి



**నారాయణపేట టౌన్,జనవరి 08 మనసాక్షి**

నారాయణపేట మండలంలోని బండగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాఘవేందర్ రెడ్డి ఇటీవల ఉట్కూరు దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో అనివార్య కారణాలవల్ల అంతక్రియలకు హాజరు కాలేకపోయినా ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం.పర్ణిక రెడ్డి సోమవారం బండగొండ గ్రామానికి చేరుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రాఘవేంద్ర రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్పునిచ్చారు.రాఘవేందర్ రెడ్డి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని వారికి మనోధైర్యాన్నికల్పించారు.బోరు మోటార్ ప్రారంభించిన ఎమ్మెల్యే. బండగొండ గ్రామంలోని ప్రసిద్ధి గాంచిన మల్లయ్య గుడికి వచ్చే భక్తులకు మంచినీరు లేక ఇబ్బందులు పడుతున్నారని నీటి వసతి కల్పించాలని మాజీ డిసీసీ అధ్యక్షుడు కుంభం. శివకుమార్ రెడ్డి ని గ్రామస్తులు కోరడంతో తన సొంతం డబ్బులతో బోరు వేయించారు.దాంట్లో భాగంగా సోమవారం నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం పర్ణిక రెడ్డి బోరు మోటారు ప్రారంభించారు.సామజిక సేవ కార్యక్రమాల ద్వారా నియోజకవర్గంలో ప్రజల అవసరాలను తీర్చుతున్న కుంభం. శివకుమార్ రెడ్డి అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమాన్నారు.తాను సైతం వారితో కలసి సామజిక సేవ కార్యక్రమాల్లో పాలుపంచుకొని నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, పార్టీ మండల అధ్యక్షుడు శివారెడ్డి, బండగొండ రాంచందర్,అఖిల్ రెడ్డి, సందీప్ రెడ్డి,అంజి రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులుసమయపాలనపాటించాలి

**నారాయణపేట టౌన్, జనవరి 08 మనసాక్షి :-**



అధికారులు విధుల నిర్వహణలో సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. సోమవారం ప్రజావాణి సమావేశం హాల్లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోర్టు కేసుల వివరాలు మూడు రోజుల్లోగా ఇవ్వాలన్నారు. ఆర్టిఐ కొరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి వాటిని కూడా మూడు రోజుల లోపల సమర్పించాలన్నారు. జనవరి నుండి వచ్చిన దరఖాస్తులు మూడు రోజులలో కలెక్టర్ కార్యాలయానికి నివేదిక పంపాలన్నారు. ప్రతి సోమవారం సబ్మిట్ చేయాలన్నారు. ప్రజావాణి పోర్టల్ లో జనవరి నుండి వచ్చిన వాటిని ఆన్లైన్ చేయాలన్నారు. సిబ్బంది సకాలంలో హాజరయ్యేలా చర్యలుతీసుకోవాలన్నారు. ప్రతి ఉద్యోగి బయోమెట్రిక్ ప్రతిరోజు వేయాలని ప్రతి పది రోజులకు ఒకసారి సబ్మిట్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ మున్సిపల్ చైర్మన్ పై నెగ్గిన అవిశ్వాసం

**నలగొండ ,జనవరి 8, మన సాక్షి,**



బిఆర్ఎస్ పార్టీకి చెందిన నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి పై కాంగ్రెస్ కౌన్సిలర్లు , పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. సోమవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో కలెక్టర్ సమక్షంలో అవిశ్వాస తీర్మానంపై జరిగిన ఓటింగ్ లో ఆవిశ్వాసానికి మద్దతుగా 41 మంది కౌన్సిలర్లు, వ్యతిరేకంగా అయిదుగురు. కౌన్సిలర్లు అనుకూలంగా చేతులెత్తగా. ముగ్గురు సభ్యులు గైర్హాజరుఅయ్యారు. ఒక సభ్యుడు తటస్థంగా ఓటు వేయడంతో అవిశ్వాస తీర్మానము నెగ్గినట్లుఇంఛార్జి కలెక్టర్ ప్రకటించారు .దీంతో కాంగ్రెస్ కౌన్సిలర్లు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక తేదీని తర్వాత ప్రకటించనున్నట్లు తెలిపారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

**శేరిలింగంపల్లి జనవరి 08 మన సాక్షి**



శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు పూర్తయిన సందర్భంగా సోమవారం సీఎం ఏ.రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి జగదీశ్వర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు మేలు జరిగేలా ఇళ్ల స్థలాల పట్టాలు,ప్రభుత్వ భూముల పర్యవేక్షణ తదితర అంశాలు సీఎం దృష్టికి తీసుకెళ్లారు.. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన సీఎం నిత్యం ప్రజలతోనే ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగాలని వి.జగదీశ్వర్ గౌడ కి తెలిపారు.

# దళిత బంధు లబ్దిదారులకు వెంటనే గ్రౌండింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

**నల్లగొండ ,జనవరి 8, మన సాక్షి:**

గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన దళిత బంధు రెండవ ఫేజ్ నల్లగొండ నియోజకవర్గంలోని 1056 మంది దళిత లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ఇచ్చిన వారందరికీ గ్రౌండ్ ప్రక్రియ పూర్తి చేయాలని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాలరెడ్డి దళిత బంధు సాధన కమిటీ కన్వీనర్ పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని కోరారు. నల్లగొండ నియోజకవర్గ దళిత బంధు సాధన కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఒకరోజు దీక్షలు చేయడం జరిగింది. ఈ దీక్షలకు మద్దతుగా కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల కనుగుణంగా గ్రామసభలు వార్డు సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి డిసెంబర్ 7న లక్ష్మీ గార్డెన్ లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సభ నిర్వహించి ప్రతి ఒక్కరికి ప్రొసీడింగు అందజేయడం జరిగిందని అన్నారు. లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం మూడు లక్షల చొప్పున నిధులను కూడా విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల కోడ్ వలన నిలిచిపోయిన ప్రక్రియ వెంటనే ప్రభుత్వం నిధులను విడుదల చేసి గ్రౌండ్ పూర్తి చేసి నిరుపేద దళితులను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం గత స్కీములను రద్దు చేయాలనుకోవడం సరైన పద్ధతి కాదని అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు అందించాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వాలకి ఉంటుందని అన్నారు. ప్రభుత్వం కుంటి సాకులతో పేదల పథకాలు రద్దు చేయడం మానుకోవాలని అన్నారు. దళిత బంధు గ్రౌండింగ్ పూర్తి అయ్యేవరకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎలాంటి పోరాటాల కైనా సిద్ధంగా ఉండాలని తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై నిలదీస్తానని అన్నారు. నల్లగొండ నియోజకవర్గంలో దళిత బంధు అమలు చేయనట్లయితే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని మంత్రులు, ముఖ్యమంత్రి వద్దకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. దీక్షలకు మద్దతుగా గొర్రెల, మేకలు,చాపలు మాజీ చైర్మన్ డోదిమెట్ల బాలరాజు యాదవ్ మద్దతు పలికి మాట్లాడడం జరిగింది.ఈ దీక్షల కార్యక్రమంలో దళిత బంధు సాధన కమిటీ నాయకులు బకరం శ్రీనివాస్ అద్దంకి రవీందర్ నాయకులు భువనగిరి దేవేందర్ బకరం వెంకన్న అభిమన్యు శ్రీనివాస్ కందుల లక్ష్మయ్య బడుపుల శంకర్ చింతా సైదులు కందుల రమేష్ శ్రీకర్ విమలమ్మ యాదమ్మ సర్పంచులు దళిత బంధు లబ్ధిదారులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల సందర్శించిన ఎమ్మెల్యే శంకర్

## కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన కాశీనాథ్ రెడ్డి.

**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, జనవరి 08, మనసాక్షి :**

షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సోమవారం సందర్శించారు. కళాశాలకు సంబంధించిన పలు అంశాలను గురించి తెలుసుకోవడం జరిగింది. నూతన కళాశాల భవనంలోకి మారిన తరువాత కళాశాలలో నెలకొన్న ఇబ్బందులను గురుంచి ఎమ్మెల్యే అధ్యాపకుల నుంచి అడిగి తెలుసుకున్నారు. కళాశాలకు కావాల్సిన కనీస మౌలిక వసతులు ఇంకా అనేక సమస్యలను తీర్చేందుకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం కళాశాల ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కాశీనాథ్ రెడ్డి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకన్న, సీనియర్ నాయకులు కాశీనాథ్ రెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పైప్ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి జనవరి 08 మన సాక్షి**

అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో సకాలంలో చేపట్టాలని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అధికారులకు సూచించారు.డివిజన్ పరిధిలోని గోపినగర్, నెహ్రు నగర్ లలో నూతనంగా చేపడుతున్న డ్రైనేజీ పైప్ లైన్ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన కాలనీలలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..గోపినగర్, నెహ్రు నగర్ లలో మరిన్ని అభివృద్ధి పనులను చేపడుతామని, ఈ డ్రైనేజీ పైప్ లైన్ వేయడంతో ఎన్నో ఏళ్లుగా ఉన్న డ్రైనేజీ సమస్య తీరనుందని తెలిపారు. అదేవిధంగా డ్రైనేజీ పైప్ లైన్ వేసిన వెంటనే దానిపై రోడ్డు నిర్మాణం చేపట్టాలని,స్థానిక ప్రజలు కోరినట్లుగా పడిపోయిన పాత ఇనుప స్తంభాల స్థానంలో కొత్త సిమెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలనీ సంబంధిత అధికారులకు కార్పొరేటర్ సూచించారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మా, వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, పద్మ రావు, రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, మహేందర్ సింగ్, దస్తగిర్, సుభాష్ రాథోడ్, ఫక్రుద్దీన్, లడ్డు, తుకారాం, నవీన్, రజాక్, రియాజ్, ఖాజా, ఎజాస్, రవి, ఉమా, మహిళలు దివ్య, నిరూప, తదితరులు పాల్గొన్నారు.

# బిటిఎ క్యాలెండర్ ఆవిష్కరణ



**మదనపల్లి, జనవరి 8, మన సాక్షి**

అన్నమయ్య జిల్లా కురబలకోట జడ్పీ హైస్కూల్ ఆవరణలో సోమవారం బహుజన టీచర్స్ అసోసియేషన్(బిటి ఎ) క్యాలెండర్ ఆవిష్కరణ గావించారు .ఈ కార్యక్రమం లో భాగంగా విచ్చేసిన ఎంఇ ఓ శ్రీనివాసులు, కురబలకోట హెచ్ ఎం త్రివేణి, నాయకులు గణేష్ భూపతి, రూతు, సాంబ శివ,అరుణ, మోహన్ బాబు, లక్ష్మి, శ్రీనివాసులు,బాలాజీ, మునిరత్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు..ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యల పరిష్కారం కోసం పోరాడడం అవసరమని పిలుపునిచ్చారు.

# ఎంపీపీ పదవికి చింతా కవితా రాదారెడ్డి రాజీనామా



**కోదాడ,జనవరి 8, మనసాక్షి :**

కోదాడ మండల పరిషత్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి.జిల్లా పరిషత్ సీఈఓ కి రాజీనామా లేఖ సమర్పించిన ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి.ఈ సందర్భంగా కోదాడ ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి మాట్లాడుతూ రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం నుండి వచ్చినప్పటికీ రాజకీయాలకు కొత్త అయినా ఎంపీటీసీ గా,ఆ తదుపరి ఎంపీపీ గా అవకాశం కల్పించిన బి ఆర్ఎస్ పార్టీకి ఆదేవిధంగా మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ , గుడిబండ గ్రామ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని నాకు ఇచ్చిన సదావకాశాన్ని నా శక్తికి మించి గుడిబండ గ్రామంతో పాటుగా మండల పరిధిలోని అన్ని గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేసి మండలాన్ని ఆదర్శంగా నిలపడం సంతోషాదాయకం. పదవులు రాజకీయంలో శాశ్వతం కాదని చేసిన సేవ మాత్రమే శాశ్వతమని మారుతున్న రాజకీయ సమీకరణాలు దృష్ట్యా నాకు అండగా నిలబడి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఎంపీటీసీ లే నన్ను వ్యతిరేకిస్తూ నాపై అవిశ్వాసం ఏర్పాటు చేయడంతో మండల అధ్యక్షురాలిగా వారు నా పట్ల విముఖతతో ఉన్నారని భవిస్తూ వారి అభిప్రాయానికి వ్యతిరేకంగా వెళ్లడం ఇష్టం లేక సామాజిక బాధ్యత కలిగిన వ్యక్తిగా,వ్యక్తిత్వం కలిగిన వ్యక్తిగా మనస్సాక్షికి లోబడి నైతికభాధ్యతగా మండల అధ్యక్షురాలి పదవికి రాజీనామాను జిల్లా సీఈఓ కి సమర్పించనైనది. నా రాజీనామాలో ఎలాంటి వ్యక్తిగత రాజకీయ దురుద్దేశాలు లేవని ఎవరి ఒత్తిడి ప్రోద్బలం లేకుండా నా ఇష్టపూర్తిగా రాజీనామా చేస్తున్నాను. ఈ నాలుగున్నారేళ్ల కాలంలో నాకు అన్నివిధాలుగా సహకరించి తోబుట్టువుగా భావించి అక్కున చేర్చుకుని ఆదరించిన ప్రజలకు, ఎంపీటీసీలకు,సర్పంచులకు,ఇతర ప్రజా ప్రతినిధులకు,అధికారులకు అనధికారులకు,పత్రికా విలేఖరులకు మండల పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. వీరి వెంట మోతె మండల అధ్యక్షులు శీలం సైదులు, మండల సర్పంచులు శెట్టి సురేష్ నాయుడు, పాముల మస్తాన్, భూక్యా సైదా,మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఉద్దండు, దాసరి వీరబాబు, అంబడిపూడి రవి కుమార్ తదితరులు ఉన్నారు.

# మరో విప్లవం సోషల్ మీడియా..!! విడిపోని బంధమిది



**మదనపల్లి, జనవరి 8, మన సాక్షి**

మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ %డ% సైన్స్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగము సోషల్ ఇన్ఫర్మేషన్ నెట్వర్క్ – డేటా ఎనాలిసిస్ అండ్ విజువలైజషన్ అనే అంశంపై అవగహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా డాక్టర్ ఆర్ రాజకుమార్ మాట్లాడుతూ నేటి యువతకు సోషల్ మీడియాతో ఉన్న అనుబంధం మనం మాటల్లో చెప్పలేనిదని చెప్పవచ్చు. ప్రతిక్షణాన్నీ, ప్రతి సందర్భాన్నీ ఒడిసి పట్టుకుని, పోస్ట్ చేయడానికి ఆసక్తి చూపుతారు. ఇక స్మార్ట్‌ఫోన్లు చేతిలోకి వచ్చాక క్షణక్షణం అప్‌డేట్లు చూడటం ఓ అలవాటుగా మారిపోయింది. అందులో ముఖ్యంగా ఫేస్ బుక్, వాట్సాప్, యు ట్యూబ్, ఇన్ స్టాగ్రామ్ మొదలైన ఎన్నో ప్లాట్ ఫామ్ లు అందుబాటులో ఉన్నాయనీ, వాటిని మన కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు వాటి గురుంచి తెలుసుకొని అవగాహన పెంచుకోవాలన్నారు. డేటా ఎనాలిసిస్ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. పరిశోధనలు చేయడానికి డేటా మనకు అవసరము. ఆ డేటా కు ఆన్లైన్ లో డౌన్లోడ్ చేయకుండా, రియల్ గా డేటా సెకరించడం ఎంతో ముఖ్యమన్నారు. జబ రెఫ్ టూల్ లో అనేక పరిశోధనలు కు సంబంధిచిన డేటా ఉందని వాటి ద్వారా సమాచారం సేకరించవచ్చన్నారు. డేటా విజువలైజషన్ కు సోక్ నెట్ వీ అను టూల్ ను వాడుతామన్నారు. కార్యక్రమం లో కళాశాల సి.ఎస్.ఈ విభాగాధిపతి డాక్టర్ ఆర్. కల్పన, కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. సత్య, యం ఎస్ పి దుర్గారావు పాల్గొన్నారు.

# మన సాక్షి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**మర్రిగూడ, జనవరి 8, మన సాక్షి:హో**

మన సాక్షి 2024హోనూతన సంవత్సర క్యాలెండర్ తాసిల్దార్ బక్క శ్రీనివాస్. ఎంపీడీవో వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు,హోమర్రిగూడ మండల కేంద్రంలోని స్థానికహో తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం తాసిల్దార్హోబక్క శ్రీనివాస్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు చేతుల మీదుగాహో ఆవిష్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సాక్షి దినపత్రిక అది తక్కువ సమయంలో అందరిహో ఆదరభిమానాలను పొందిందన్నారు, వాస్తవాలు రాసే పత్రికగాహోమన సాక్షి గుర్తింపు పొందింది అన్నారు, మన సాక్షి పత్రికహోక్యాలెండర్ ప్రతి ఒక్కరికి ఉపయోగపడే విధంగా ఉందని అన్నారు, కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ తారకరామన్, కాంగ్రెస్ మర్రిగూడ మండల అధ్యక్షులు ముద్దం నరసింహ, బిజెపి మండల నాయకులు లాలూ నాయక్, బిఆర్ఎస్ మండల యువజన నాయకులు ఎంజాల యాదగిరి, మన సాక్షి రిపోర్టర్ మహమ్మద్ అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు.

# సీఎం జగన్ ను మళ్లీ గెలిపించండి: ఎమ్మెల్యే రెడ్డి శాంతి

**మెలియాపుట్టి. జనవరి 8,మన సాక్షి:**



అవ్వ, తాతలకు ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మనసున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికలలో మళ్లీ గెలిపించాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి కోరారు.శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం మెలియాపుట్టి మండలం రట్టిని గ్రామంలో వైయస్సార్ పెన్షన్ కానుక, ఇకపై నుండి రూ.3000 వేల రూపాయలకి పెంపు ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సోమవారం హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మన పక్క రాష్ట్రం ఒడిశాలో నెలకు 500 రూపాయలు పింఛన్ అందిస్తున్నారని అదే ఆంధ్రప్రదేశ్ లో దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పింఛన్ లబ్ధిదారులకు నెలకు 3000 రూపాయలు పెంచి ఇస్తున్నారని ఈ తేడాను ప్రజలు గమనించాలని కోరారు.అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చిన మనసున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అందరూ ఆదరించాలని.. మళ్లీ సీఎం జగన్ గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు శత శాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారులకు పెంచిన 3000 రూపాయలు పెన్షన్ డబ్బులు అందజేశారు. తెలుగుదేశం , జనసేన నాయకులు మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకోవడానికి వస్తుంటారని.. వారి కల్లబొల్లి మాటలు ప్రజలెవరు నమ్మవద్దని హితువు పలికారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విజయాన్న ఎవరు ఆపలేరని ఆయన స్పష్టం చేశారు. రానున్న ఎన్నికలలో పాతపట్నం నియోజకవర్గం నుండి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి బై పోతు ఉదయ్ కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు బాలరాజు, గ్రామ సర్పంచ్ మంజుల శ్యామలో, శ్యాములో బాబు, పోలాకి జై ముని రావు, భాస్కర్ దాస్, నక్క బాబురావుఎంపీడీవో చంద్రకుమారి, తాసిల్దార్ సరోజినీ, ఈవో పి ఆర్ డి తారకేశ్వరి, పలువురు వైసీపీ నేతలు ,అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది ,గ్రామ

# శబరిమలలో సూర్యాపేట వాసి మృతి

**సూర్యాపేట ,జనవరి 08,మనసాక్షి:**



సూర్యాపేట జిల్లా ఆత్మకూరు ఎస్ మండలం తుమ్మల పెన్ పహాడ్ గ్రామానికి చెందిన ఉయ్యాల లింగయ్య స్వామి గుండెపోటు తో శబరిమల లొ మృతి చెందారు. అయ్యప్ప స్వామి మాల ధరించి స్వామి దర్శనం కోసం శబరిమల వెళ్లారు. దర్శనం కోసం క్యూ లైన్లో ఉన్న లింగయ్య శరణుగుతి వద్ద గుండెపోటు తో ఒక్కసారిగా కూలి పోయాడని . అక్కడే ఉన్న మిత్రులు స్థానికులు సిఆర్పి చేసి , దేవస్థానం సిబ్బంది సహకారం తో పట్టానం దిట్ట ఆసుపత్రికి తరలించారు. అక్కడి కి చేరే సరికి మృతి చెందారు. కేరళ రాష్ట్రం లొ ఉన్న మృతదేహాన్ని స్వస్థలం తీసుకువచ్చేందుకు అక్కడ ఉన్న అఖిల భారత అయ్యప్ప సేవా సమితి, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యులు, వాహనం ఏర్పాటు చేశారు.తన వెంట వున్నా మిత్రుల సహకారం తో సూర్యాపేట కు తీసుకోని వస్తున్నారు. లింగయ్య స్వామి మృతి పట్ల అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రంగు ముత్యంరాజు సంతాపం వ్యక్తం చేశారు. మృతి ని కుటుంబానికి ప్రచార సభ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తామని చెప్పారు.

# అక్రమ గంజాయి రవాణా చేస్తున్న అంతర్ రాష్ట్ర నిందితులు అరెస్ట్

**నలుగురు నిందితులు అరెస్ట్**

**ఒక డిసియం,మూడు సెల్ ఫోన్స్ స్వాదీనం**

**ఎస్పీ చందనా దీప్తి**




**నల్లగొండ ,జనవరి 8, మనసాక్షి.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మికంగా తీసుకొన్న మాదకద్రవ్యాల నిర్మూలన లో భాగ0గా, తెలంగాణ రాష్ట్రడి.జి.పి ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపి నిరంతర నిఘా లో బాగంగా సోమవారం రోజు నమ్మదగిన సమాచారం మేరకు ఆంద్ర రాష్ట్ర నుంచి అంతర్ రాష్ట్ర ముఠా ఒక డిసియం వాహనంలో గంజాయిని తరలిస్తున్నాని తెలపగా నాగార్జున సాగర్/విజయపూరి పోలీసు స్టేషన్ యస్.ఐ సంపత్ తన సిబ్బందితో కలిసి ఆంద్రా తెలంగాణా సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద తనికిలు నిర్వహిస్తుండగా తెల్లవారుజామున ఒక డిసియం వాహనంలో కూరగాయలు ట్రే లతో వచ్చింది అట్టి వాహనంను ఆపి తనికి చేయగా అందులో ఉన్న వ్యక్తులు దిగి పారిపోతుండగా పట్టుబడి చేసి వాహనమును తనికి చేయగా అందులు బ్రౌన్ కలర్ టేపు చుట్టి ఉన్నటువంటి 168 పాకెట్లను సుమారు 336 కిలోల గంజాయిని స్వాదీనము చేసుకొని అదుపులోకి తీసుకొని విచారించగ వీరు చెప్పిన వివరాల ప్రకారం మహా రాష్ట్రకి చెందిన జ్ఞానోబా అమోల్, గణపతి బసవరాజ్ సోనాల్, సంగమేశ్వర సదా శివ జంగనే, ఖయ్యూమ్ ఇషాకే లమని తెలిపి, జ్ఞానోబా అమోల్ ఘూరే డ్రైవర్ గా పని చేసే క్రమంలో నిజామాబాద్ జిల్లాకి చెందిన జయపాల్ అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. జయపాల్ గంజాయి సరఫరా చేస్తుంటాడు అదే క్రమంలో జ్ఞానోబా అమోల్ ఘూరేకి



విజయనగరం నుంచి గంజాయి తీసుకొని మహారాష్ట్ర కి తీసుకవెళ్ళి అక్కడ నేను చెప్పిన వ్యక్తికి సరఫరా చేస్తే ఒక లక్ష రూపాయలు ఇస్తా అనగా ఒప్పుకొని జ్ఞానోబా అమోల్ ఘూరే తో పాటు ముగ్గురు వెళ్ళి అక్కడ నుండి లోడ్ చేసుకొని వరంగల్ మీదిగా వెళ్తే పట్టుబడతామని గుంటూర్,మాచర్ల మీదిగా వస్తూ పట్టుబడ్డగా, వీరి వద్ద నుండి 168 పాకెట్స్ సుమారు 336 గంజాయిని స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండుకి పంపినట్లు ఎస్పీ తెలిపారు.

నిందితుల వివరాలు

జ్ఞానోబా అమోల్ ఘూర ఎడ్వాల్ నగ్నాట గ్రామం,చకుర్ తాలూక్, లాతూర్ జిల్లా, మహారాష్ట్ర గణపతి బసవరాజ్ కమీనర్ తాలూకా, బీదర్ జిల్లా,కర్ణాటక రాష్ట్రం సంగమేశ్వర నగ్నాట గ్రామం,చకుర్ తాలూక్,లాతూర్ జిల్లా,మహారాష్ట్ర ఖయ్యూమ్ ఇషా వడవల్ నాగనాత గ్రామం,చకుర్ తాలూకా,లాతూర్ జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం జయపాల్ , బాన్స్ వాడ , నిజామాబాద్ జిల్లా తో పాటు ఇంకా నలుగురు పరారీలో ఉన్నారు వీరిని కూడా త్వరలో పట్టుకుంటాం. అన్నారు. అక్రమ గంజాయి, మాదకద్రవ్యాలు సరఫరా చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. జిల్లా యస్.పి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మాదకద్రవ్య వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉక్కుపాదంతో అణిచివేస్తామని, ఎంతటి వారినైనా ఉపేక్షించము, యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. గంజాయి విక్రయాల గురించి గాని ,సేవించే వ్యక్తుల గురించి ,ఏ రూపంలోనైనా మాదకద్రవ్యాలను సరఫరా చేసేవారి గురించి మీకు సమాచారం తెలిస్తే, డయల్ 100 ద్వారా లేదా నేరుగా తెలియజేయవచ్చు.సమాచారం ఇచ్చేవారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.మాదకద్రవ్యాల నివారణలో ప్రజలు, పోలీసు వారికి సహకరించి,మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో అందరూ పాలుపంచుకోవాలని కోరారు.

# బోయినపల్లి వినోద్ కుమార్ పై ఆరోపణలు అవాస్తవం

## సహకార సంఘం చైర్మన్ గడ్డం స్వురధర్ రెడ్డి

**వేములపల్లి జనవరి 8 మన సాక్షి**




తెలంగాణ ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ పై కొంతమంది సోషల్ మీడియా లో అసత్యాలను ప్రచారం చేయడాన్ని వేములపల్లి మండలం సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గడ్డం స్రుదర్ రెడ్డి, తీవ్రంగా ఖండించారు.సోమవారం సల్కునూరు లోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు వినోద్ కుమార్ ఎదుగుదలను చూసి ఓర్వలేక ఆయనపై అసత్యప్రచారాలు చేస్తున్నారన్నారు. పనికట్టుకొని సోషల్ మీడియాలో బోయినపల్లి వినోద్ కుమార్ తన అన్న కూతురికి విద్యుత్ శాఖలో ఉద్యోగం ఇప్పించుకుని ఇంట్లో ఉంచి జీతం ఇప్పిస్తున్నారని దుష్ప్రచారంచేయడం సిగ్గుచేటన్నారు.వాస్తవానికి బోయినపల్లి వినోద్ కుమార్ కి అన్న లేలేరని, వీరిదగ్గర బంధువులలో ఎవరులేరని బీజేపీ,కాంగ్రెస్,నాయకులు సత్యాలు తెలుసుకోకుండా ఇంకింత జ్ఞానం అనేది లేకుండా అసత్యాప్రచారం చేయడం ఆపాలన్నారు.ఎవడో తెలివి తక్కువ వ్యక్తి సోషల్ మీడియాలో పెట్టిన పోస్టును పోటీ పడి పదేపదే వైరల్ చేయడంకాంగ్రెస్ బిజెపి నాయకుల దిగజారుడు తనానికినిదర్శనమనిధ్వజమెత్తారు. నిరంబరుడు, పేదల సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న వినోద్ కుమార్ పై అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు చెప్పారు.ఇలాంటి దుష్ప్రచారం చేయడంతో సూర్యుడి మీద ఉమ్మేసినట్లేఅవుతుందన్నారు.

# మండల మహిళా అధ్యక్షురాలుగా మంత్రాల కవిత



**మాడుగులపల్లిబీ జనవరి 8 మనసాక్షి**

మాడుగులపల్లి మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలుగా మంత్రాల కవిత ఎన్నికయ్యారు. నల్లగొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మంత్రాల కవిత మాట్లాడుతూ ముందుగా ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీమంత్రి కుందూరు జానారెడ్డి, జెడ్పిటిసి పుల్లెంల సైదులు మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి మరియు మండల కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నామీద నమ్మకంతో నన్ను నియమించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న మంత్రాల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# కామ్రేడ్ నరసింహకు ఘన నివాళులు



**వలిగొండ :జనవరి 8 ,మన సాక్షి**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణంలోని సిపిఎం వలిగొండ పట్టణ నాయకులు ఎడవల్లి నరసింహ ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందడం జరిగింది. కామ్రేడ్ ఎడవెల్లి నరసింహ పార్థివ దేహం పై సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, కల్కూరి రామచందర్, పట్టణ శాఖ కార్యదర్శి గర్దాసు నరసింహ, సిపిఎం పట్టణ నాయకులు వేముల లక్ష్మయ్య ,సైదులు, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వేముల నాగరాజు ,నాయకులు వేముల జ్యోతిబసు,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తులను వేగంగా అన్ లైన్ చేయాలి: ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి



**మిర్యాలగూడ టౌన్,జనవరి 8, మన సాక్షి:**

మిర్యాలగూడ మండలంలో ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అభయ హస్తం, ఐదు గ్యారంటీలకు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల డాటాను వేగంగా ఆన్ లైన్ చేయాలని ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ హాలులో జరిగిన గ్రామపంచాయతీ కార్యదర్శుల, ఈ పంచాయతి సిబ్బంది సమావేశంలో ఆమె మాట్లాడుతూ దరఖాస్తులో వచ్చిన అంశాలను ఎలాంటి తప్పులు దొర్లకుండా చేయాలని ఆమె కోరారు. ఇప్పటివరకు 5,645 దరఖాస్తులు మాత్రమే ఆన్ లైన్ చేశారని త్వరగా పూర్తి చేయాలని ప్రత్యేక అధికారి డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి కోరారు. సమావేశంలో తహసిల్దార్ ఎన్.హరిబాబు, ఎంపిఓ టి. వీరారెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ పి. కరుణాకర్, ఎస్ఎ భరద్వాజ పాల్గొన్నారు.

# వేద విజ్ఞత ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డిక్షనరీల పంపిణీ



**మిర్యాలగూడ టౌన్, జనవరి 8, మన సాక్షి:**

నక్క ప్రభాకర్ తన పుట్టినరోజు సందర్భంగా బకలవాడలోని అత్యధిక హాజరు శాతం కలిగిన పేద విద్యార్థులకు డిక్షనరీలను పంపిణీ చేశారు. పూర్వ విద్యార్థి అయిన ప్రభాకర్ పాఠశాల విద్యార్థుల పట్ల సౌహార్థతతో పుస్తకాలు పంపిణీ చేయడాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులు పాఠశాల అభ్యున్నతికి తోడ్పడటం అభినందనీయమని ఇతర పూర్వ విద్యార్థులు కూడా రేపు పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సహకరించాల్సిందిగా ప్రధానోపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.లెటర్స్ ల గురించి ప్రభాకర్, నక్కా ప్రభాకర్ని అభినందిస్తూ పిల్లలు పెద్దలు జన్మదినలు పెళ్లిరోజులు సందర్భా లోపల అనవసరంగా వేలాది రూపాయలు కేకుల కోసం కోకుల కోసం ఖర్చు చేస్తూ వృధా చేయడం కంటే ఇట్లా అవసరమైన పిల్లలకు సహకరించడం అభినందనీయమైన విషయమని అన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి

**మర్రిగూడ, జనవరి 8, మన సాక్షి:**



రోడ్డు ప్రమాదంలో చెయ్యి కోల్పోయిన ఘటన రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం . పాత మాల్, మాల్ లో జరిగినది, పాత మాల్ గ్రామానికి చెందిన నల్లవెల్లి పెద్ద వెంకటయ్య తన ద్విచక్ర వాహనంపై పాత మాల్ నుండి మాల్ మార్కెట్ కు వెళ్లి క్రమంలో మాల్ నుండి మర్రిగూడ వెళ్లే గనేట్ లోడ్ తో వెళ్తున్న ట్రాక్టర్ బలంగా ఢీకొట్టడంతో అతను కింద పడడంతో అతని చెయ్యి మీదికి ట్రాక్టర్ టైరు వెళ్లడం జరిగింది, అతని చేయి మొత్తం చిందరవందర అయింది, వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు యాచారం పోలీసు తెలిపారు,

# బిల్ట్ ఫ్యాక్టరీ పునరుద్దరణకు సహకరిస్తా

## ఉన్నతాధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ వెల్లడి

## సిఎం రేంవత్‌తో కోకాకోలా ప్రతినిధుల భేటీ

**హైదరాబాద్:** బిల్ట్ ఫ్యాక్టరీ పారిశ్రామిక యూనిట్ల పునరుద్ధరణకు అన్ని విధాల సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లాలోని మంగపేట మండలం కమలాపురం పేపర్ ఫ్యాక్టరీ 2014లో కొన్ని కారణాలవల్ల మూతపడింది. దానిని పునరుద్ధరించే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో ఉన్నత అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాలను పెంచడానికి, ఉపాధిని కల్పించడానికి ములుగు జిల్లాకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. కమలాపురంలోని బిల్ట్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు ఐటీసీ కంపెనీకి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధిలో పాలు పంచుకునేందుకు ప్రముఖ కూల్ డ్రింక్స్ తయారీ కంపెనీ హిందుస్థాన్ కోకా కోలా బెవరేజెస్ ముందు కొచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కంపెనీ ప్రతినిధుల బృందం సోమవారం భేటీ అయ్యింది. కోకా కోలా రాష్ట్రంలో ఇప్పటివరకు దాదాపు రూ.3వేలకోట్లకుపైగా పెట్టుబడులు పెట్టింది. సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లో గ్రీన్ ఫీల్డ్ బాట్లింగ్ ప్లాంట్ నిర్మాణంలో ఉంది. రాష్ట్రంలో పెట్టుబడులతో పాటు సామాజిక అభివృద్ధిలో తమ కంపెనీ భాగస్వామ్యమవుతుందని, అందుకు తగిన విధంగా ప్రాజెక్టులను విస్తరిస్తామని ప్రతినిధులు పేర్కొన్నారు. అయితే, పెట్టుబడులకు రక్షణ కల్పించడంతో పాటు పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తగినంత సహాయ సహకారాలు అందిస్తామని సీఎం కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. కంపెనీల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు రాష్ట్రంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానం అమల్లో ఉంటుందని చెప్పారు. హిందుస్థాన్ కోకా కోలా బెవరేజెస్ పబ్లిక్ ఆ÷ర్స్ చీఫ్ హిమాన్షు ప్రియదర్శనితో పాటు పలువురు కంపెనీ ప్రతినిధులు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.

# బిల్కిస్ బానో కేసులో సుప్రీం తీర్పు

## బాధితురాలికి న్యాయం దక్కిందన్న రాహుల్

న్యూఢిల్లీ : బిల్కిస్ బానో కేసులో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సోమవారం ఇచ్చిన సంచలన తీర్పుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఎట్టకేలకు ఇన్నాళ్ల తర్వాత ఆమెకు న్యాయం దక్కిందని హర్షం చేసిన ఆయన.. ఇదే సమయంలో బీజేపీ ప్రభుత్వంపై కూడా ధ్వజమెత్తారు. బిల్కిస్ బానో చేసిన అలుపెరుగని పోరాటం.. అహంకార బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా న్యాయ విజయానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఎన్నికల ప్రయోజనాల కోసం న్యాయాన్ని చంపేసే ధోరణి ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎంతో ప్రమాదకరం. ఈరోజు సుప్రీంకోర్టు తీర్పుతో.. నేరస్థుల్ని ఎవరు పోషిస్తున్నారో మరోసారి తేలిపోయింది. బిల్కిస్ బానో అలుపెరగని పోరాటం.. అహంకార బీజేపీ ప్రభుత్వంపై న్యాయ విజయానికి ప్రతీక అని ఎక్స్ వేదికగా రాహుల్ చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీ సోదరి ప్రియాంక గాంధీ వాద్రా కూడా సుప్రీంకోర్టు నిర్ణయంపై స్పందించారు. ఇది న్యాయ విజయమని ఆమె పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు.. బీజేపీ మహిళా వ్యతిరేక విధానాలను బహిర్గతం చేసింది. దీని తర్వాత న్యాయవ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం మరింత బలపడుతుంది. తన పోరాటాన్ని ధైర్యంగా కొనసాగించినందుకు బిల్కిస్ బానోకి అభినందనలు‘ అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కూడా సుప్రీంకోర్టు తీర్పుని స్వాగతించారు. భవిష్యత్తులో రేపిస్టులందరికీ ఈ తీర్పున ఒక ఉదాహరణగా పని చేస్తుందని తాను ఆశిస్తున్నానని అన్నారు. మహిళా సాధికారత విషయంలో బీజేపీ చేస్తున్న వాదనలన్నీ బూటకమని ఇది నిరూపిస్తుందన్నారు. గుజరాత్, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాలు బిల్కిస్ బానో నేరస్థులను విడుదల చేయడంలో సహాయపడ్డాయని.. ఆమె కుటుంబానికి వీళ్లు క్షమాపణ చెప్పాలని ఒవైసీ డిమాండ్ చేశారు. ఇదిలావుండగా.. 2002 గుజరాత్ అల్లర్ల సమయంలో బిల్కిస్ బానోపై అత్యాచార ఘటన జరిగింది.

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ట్రాన్స్‌కో ఇంజనీర్

కామారెడ్డి: వాహనాల అద్దె విషయంలో కాంట్రాక్టర్ వద్ద నుంచి రూ.12,500 రూపాయల లంచం తీసుకుంటూ ట్రాన్స్‌కో ఏఈ ఏసీబీకి చిక్కాడు. వివరాల్లోకి వెళ్తే.. కామారెడ్డి 33 /11 కేవీ సబ్ స్టేషన్‌లో అసిస్టెంట్ ఇంజినీర్‌గా పని చేస్తున్న రాజు వాహనాల అద్దె విషయంలో కాంట్రాక్టర్ డ్రైవర్ భైరవ స్వామి వద్ద నుంచి లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు కామారెడ్డి సబ్‌స్టేషన్‌లో రూ.12,500 ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వైసిపి నేతల దుష్ప్రచారాలు

## అరాచకానికి అడ్డుకట్ట వేస్తా: పరిటాల శ్రీరామ్

**శ్రీ సత్యసాయి జిల్లా:** కొందరు వైసీపీ నేతలు తనకు ఓటు వేయకపోతే చంపేస్తామని దుష్ప్రచారం చేస్తున్నారని ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు.తను చేపట్టిన పాదయాత్ర ముగింపు సందర్భంగా బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ...తనను వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తే ధర్మవరంలో అరాచకానికి అడ్డుకట్ట వేసి ప్రశాంత వాతావరణంలో ప్రజలు వ్యాపారాలు చేసుకునే విధంగా చేస్తానని తెలిపారు. ధర్మవరంలో ఏ కాలనీలో చూసినా సమస్యలు పలకరిస్తున్నాయన్నారు. గుడ్ మార్నింగ్ పేరుతో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేసింది ఏమీ లేదన్నారు. ధర్మవరంలో హ్యాండ్ లూమ్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. కాపాడుకోకపోతే మనుగడే ఉండదని పరిటాల శ్రీరామ్ చెప్పారు. ధర్మవరానికి గుండెలాంటి చేనేత కార్మికుని ఆదుకునే విధంగా తన తొలి అడుగు ఉంటుందని చెప్పారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా పట్టు చీరల తయారీని చేపట్టి కార్మికులకు లాభసాటిగా మారుస్తామన్నారు. ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుల పిల్లలను ఆదుకోవడానికి వారి ద్వారానే ఒక కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ధర్మవరంలో ప్రశాంతంగా వ్యాపారాలు చేసుకునే పరిస్థితి లేదని హైటెక్ దందాలు ఇక్కడ వచ్చాయని.. ఇలాంటి వాటి పట్ల ధర్మవరం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిటాల శ్రీరామ్ సూచించారు.

# దామోదర్ ఎమ్మెల్యేగా గెలుపొందడంపై కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

## - మొక్కులు తీర్చుకునేందుకు ఏడపాయలకు పాదయాత్ర గా వెళ్లిన పోసానిపేట కాంగ్రెస్ నాయకులు

**అందోలు, జనవరి 08, మన సాక్షి :-**



అందోలు అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా సి.దామోదర్ రాజనర్సింహ ఎన్నికైనందున మొక్కు తీర్చుకునేందుకు అందోలు మండలం పోసానిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఏడుపాయల దుర్గాభవానీ మాత దేవాలయానికి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. ఎన్నికలకు ముందు దామోదర్ రాజనర్సింహ ఎమ్మెల్యేగా గెలవాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాదయాత్ర నిర్వహించిన సంగతి తెలిసిందే. న్యాయవాది, గ్రామ కాంగ్రెస్ నాయకుడు మధుసూధన్‌రెడ్డి, ఆధ్వర్యంలో ఈ పాదయాత్రను నిర్వహించారు. సుమారుగా 50 మంది కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొన్నారు. దామోదర్ రాజనర్సింహ నాయకత్వం వర్ధిల్లాలి, కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ నినాదాలు చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకొని ముందుకు కదిలారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకుడు మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దామోదర్ రాజనర్సింహను 28వేల ఓట్ల మెజార్టీతో గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన దామోదర్ హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమైందని గుర్తు చేశారు. గత ప్రభుత్వ బిఆర్ఎస్ తొమ్మిదిన్నర పాలనలో నియోజకవర్గానికి ప్రత్యేకంగా ఒరిగిందేమీ లేదన్నారు. దీంతో నియోజకవర్గంలో గతంలో దామోదర్ రాజనర్సింహ చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేసుకుని దామోదర్ నాయకత్వాన్ని కోరుకొని గెలిపించుకున్నారన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నెల రోజుల్లోనే నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించారన్నారు. భవిష్యత్తులో మరిని ఉన్నత పదవులను పొందాలని ఏడుపాయల దుర్గాభవానీ మాతను కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎండీ అనీఫొద్దిన్, నాయకులు శివచందర్, గొల్ల వెంకటేశం, గోపాల్, జనార్ధన్, ఎల్లయ్య,రఘుపతితో పాటు పలువురు పాల్గొన్నారు.

# తాసిల్దార్ ను సన్మానించిన జడ్పిటిసి

**నాగిరెడ్డిపేట్, జనవరి,08, మన సాక్షి:**



నాగిరెడ్డిపేట మండలం తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మణ్. ఇంతకుముందు మండల తాసిల్దారుగా బాధ్యతలు నిర్వహించిన మహేందర్ బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో లక్ష్మణ్ తాసిల్దార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర జడ్పిటిసిల ఫోరం ప్రధాన కార్యదర్శి,మండల జడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి సోమవారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలకు మంచి సేవలు అందించి ఎప్పుడూ అందుబాటులో ఉండాలని ఆయనను జెడ్పిటిసి కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య,నాయకులు వంశీకృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ వేగవంతంగా జరగాలి

## ఆర్డీఓ నర్సింహారావు

**దంతాలపల్లి,జనవరి 8, మన సాక్షి**



ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల కంప్యూటరీకరణను వేగవంతంగా చేపట్టాలని తొర్రూరు ఆర్డీఓ నర్సింహారావు ఆదేశించారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన కార్యక్రమంలో అభయహస్తం క్రింద అమలు చేయబోతున్న పథకాల మంజూరికై ప్రజలు సమర్పించిన దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ ప్రగతిని తహశీల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీఓ విజయలక్ష్మి తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ నిర్దేశగించిన గడువులోగా దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రణాళిక బద్దంగా చేపట్టాలన్నారు. దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ పూర్తి అయినచోట సిబ్బందిని దరఖాస్తులు ఎక్కువగా ఉన్నచోట ఏర్పాటుచేసి నిర్ణీత వ్యవధిలో పూర్తిచేయాలన్నారు. ఆకస్మికంగా పర్యవేక్షణ చేపడతామన్నారు. అధికారులు,సిబ్బంది అందుబాటులో ఉండి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ వేగవంతంగా చేపట్టేలా పనిచేయాలన్నారు. ఎంపివో అఫ్సర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పూసల కుల సంఘం నూతన అధ్యక్షుడిగా చేను రమేష్

**లక్షెట్టిపేట్ జనవరి 8 (మన సాక్షి)బీ**



మంచిర్యాల జిల్లా పూసల కుల సంఘము జిల్లా అధ్యక్షుడు మధుర కోళ్ల తిరుపతి, గౌరవ అధ్యక్షులు పట్టేము కొమురయ్య ఆధ్వర్యంలో పూసల కుల సంఘము అభివృద్ధి దిశగా కుల సంఘాల ఐక్యత కోసము సోమవారం రోజున లక్షెట్టిపేట్ మండలం నూతన అధ్యక్షుడిగా చేను రమేష్ బాబుని ఎన్నుకోవడం జరిగింది. మండలంలోని వివిధ గ్రామాల పూసల కుల సంఘం సభ్యులు ఏకగ్రీవంగా లక్షెట్టిపేట్ మండలం పూసల కుల సంఘం అధ్యక్షుడు గా చేను రమేష్ బాబు కి మద్దతు ప్రకటించడం ద్వారా జిల్లా కమిటీ వారు ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టెం సారయ్య, చిన్న రాములు, పెద్ద రాములు, జిల్లా స్పీకర్ కోల నరసింహస్వామి, జిల్లా సంయుక్త కార్యదర్శి మద్దినేని స్వామి, మంచిర్యాల మండల్ ఉపాధ్యక్షులు నాయన వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కావేటి రాజు, బెల్లంపల్లి మండల అధ్యక్షులు నాగిశెట్టి సాగర్, జైపూర్ మండల అధ్యక్షులు దుర్గేష్, పాల్గొనడం జరిగింది. లక్షెట్టిపేట్ పూసల సంఘం నూతన కమిటీ అధ్యక్షులు చేను రమేష్ బాబు,ఉపాధ్యక్షులు మద్యవేని గంగాధర్,ఉపాధ్యక్షులు పసులోటి తిరుపతి,ప్రధాన కార్యదర్శి చీర్ల సాయికుమార్,
కోశాధికారి చీరల సతీష్,ముఖ్య సలహాదారులుకోల పెద్ద సారయ్య,కోల వెంకన్న,కోల నరసింహస్వామి,
చీర్ల గంగన్న, కార్యవర్గ సభ్యులు చీర్ల సమ్మయ్య, ముద్రకోల సంపత్ ,కోళ్ల చిన్న సారయ్య,గుడ్ల చందు,ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ నా మీద ఎంతో నమ్మకంతో లక్షెట్టిపేట్ మండలం పూసల కుల సంఘం అధ్యక్షునిగా నియమించినందుకు జిల్లా అధ్యక్షులుకి ముద్ర కోళ్ల తిరుపతి, గౌరవ అధ్యక్షులు పట్టెం కొమురయ్య జిల్లా కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మన సాక్షి క్యాలెండర్ ను ఆవిష్కరించిన తాసిల్దార్



**లక్షెట్టిపేట్ జనవరి 08 (మన సాక్షి)**

నూతన సంవత్సర 2024 మనసాక్షి దినపత్రిక క్యాలెండర్ ను సోమవారం రోజున లక్షెట్టిపేట్ తాసిల్దార్ రాఘవేంద్రరావు తాసిల్దార్ కార్యాలయంలో లక్షెట్టిపేట్ మనసాక్షి రిపోర్టర్ పెట్టెం నరేష్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రాఘవేంద్రరావు మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రికల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

# సిద్దిపేట కమిషనర్ గా ' అనురాధ ' బాధ్యతలు..!

**దుబ్బాక, జనవరి 08, మనసాక్షి:**



నూతనంగా ప్రభుత్వం నియమించిన సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ గా అనురాధ నియమకమైన విషయం అందరికీ తెలిసిందే. సోమవారం సిద్దిపేట పోలీస్ కమిషనర్ గా అనురాధ బాధ్యతలుస్వీకరించారు. పెండింగ్ లో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించేందుకుకృషి చేస్తానన్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన మాజీ టిఎస్టిపీసి చైర్మన్ బిక్షపతి

**అందోలు, జనవరి 08, మన సాక్షి :-**



తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, జాగృతి రాష్ట్ర నాయకులు మఠం బిక్షపతి సోమవారం సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన వల్లూరి క్రాంతిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అభివృద్ధికి తమమంతు సహకారం అందిస్తామని అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు అభివృద్ధి చేకురుతుంది.

**మొట్ట మొదటి సర్వసభ సమావేశంలో పాల్గొన్న రామచంద్రనాయక్.**

**పార్టీలకు అతీతంగా అభివృద్ధి ఫలాలను అందజేస్తాం.**

**గ్రామాల్లో ఉన్న సమస్యను నివేదిక కోరిన ఎమ్మెల్యే.**

**ఆరు గ్యారెంటీ పథకాలు ప్రతి ఇంటికి చేరుతుంది.**



**కురవి, జనవరి 8 మన సాక్షి :**

మండలం త్రైమాసిక సర్వసభ సమావేశం సోమవారం మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఎంపీపీ గుగులోతు పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందుతాయని ఆరు గ్యారెంటీ పథకాలను కంప్యూటర్లలో నిక్షిప్తం చేస్తున్నారని అర్హులైన లబ్ధిదారులకు పథకాలను వర్తింపజేసి అభివృద్ధి చేస్తామన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి నిధులతోపాటు పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సర్పంచ్ పదవి కాలం ముగుస్తున్న తరుణంలో తిరిగి ప్రజల మన్ననలు పొంది గెలిచిరావాలని కోరారు. కాగా ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం కురవి మండలంలోని ఏర్పాటు చేసిన సర్వసభ సమావేశం మొదటిది కావడం గమనర్హం. మండల వ్యాప్తంగా ఉన్న సమస్యలను గ్రామాల వారిగా నివేదికలను అధికారుల వద్ద నుండి ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బండి వెంకటరెడ్డి, తహాసిల్దార్ సునీల్ రెడ్డి, ఎంపీడీవో సరస్వతి, అన్ని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలతో పాటు మాజీ జెడ్పిటిసి అంబటి వీరభద్రం, ఎర్ర నాగేశ్వరరావు , రాజేందర్ నారాయణ. తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటు నమోదు చేయాలి

## ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్

**దంతాలపల్లి ,జనవరి 8 , మన సాక్షి**



ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటు నమోదును పకడ్బందీగా చేపట్టాలని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. సోమవారం దంతాలపల్లి మండల కేంద్రంలో కార్యకర్తలతో మాట్లాడుతూ మండలంలోని అర్హత కలిగిన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. కార్యకర్తలు ఓటు నమోదు ప్రక్రియలో ముందుండి ఓటు నమోదు కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ నెమ్మది యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువకుని ఢీ కొట్టిన లారీ...

## మృతి చెందిన యువకుడు

**ఎల్లారెడ్డి, జనవరి 08, మన సాక్షి:**



బోర్ బండి ఢీ కొట్టడంతో యువకుడు అక్కడికి అక్కడే మృతి చెందాడు. ఈ ఘటన ఎల్లారెడ్డి మండలంలోని జంగామాయపల్లి ప్రధాన రహదారిపై చోటు చేసుకుంది. ఎల్లారెడ్డి మండలంలోని జంగమై పల్లి గ్రామానికి చెందిన అక్కంపల్లి బలరాజు( 19) జంగమాయపల్లి ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి వెళ్తుండగా మార్గమధ్యంలో వస్తున్న బోర్ బండిని మృతుడు బాలరాజు ప్రయాణిస్తున్న బైక్ అక్కడే ఢీ కొట్టడంతో మృతి చెందాడు. మృతి చెందిన బాలరాజ్ మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు ఎస్ఐ గణేష్ తెలిపారు. మృత్తిని కుటుంబీకుల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

# మహిళ కడుపు లోని భారీ కణతి తొలగింపు...

**ఎల్లారెడ్డి , జనవరి 8, మన సాక్షి:**



మహిళ కడుపులో నుండి ఆపరేషన్ ద్వారా భారీ కణతి తొలగించినట్లు వైద్యులు నాగేశ్వరరావు తెలిపారు. నాగిరెడ్డి పెట్ మండలంలోని మాల్ తుమ్మెద గ్రామానికి చెందిన సునీత అనే మహిళ ఆమె భర్త నర్సింలుతో కలిసి కడుపు నొప్పితో బాధపడుతూ ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఆసుపత్రిలో చేరినట్లు తెలిపారు. డాక్టర్ నాగేశ్వరరావు వైద్య పరీక్షలు నిర్వహించగా కడుపులో కణతి ఉందని గుర్తించి సోమవారం ఉదయం ఆపరేషన్ నిర్వహించి 8 కేజీల కణతి ని తొలగించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలిపారు.

# అర్జున్ రెడ్డి సినిమా దర్శకుడికి సన్మానం

**దంతాలపల్లి ,జనవరి 8 , మన సాక్షి**



అర్జున్ రెడ్డి,ఎనిమల్ సినిమాల దర్శకుడు వంగ సందీప్ రెడ్డి తన స్వగ్రామమైన దంతాలపల్లి మండల కేంద్రానికి సోమవారం వారి నానమ్మ వంగ యశోదమ్మ సంవత్సరీకానికి వచ్చిన సందర్భంగా స్థానిక యూత్ సభ్యులు దర్శకుడు సందీప్ రెడ్డిని శాలువాతో సన్మానించి సత్కరించారు. మండల కేంద్రానికి చెందిన దర్శకుడు సందీప్ రెడ్డి పెద్ద సినిమాలకు దర్శకత్వం వహించడం చాలా గొప్ప విషయమని భవిష్యత్తులో మరిన్ని సినిమాలకు దర్శకత్వం వహించి సక్సెస్ సాధించాలని యువకులు ఆకాంక్షించారు. అనంతరం దర్శకుడు సందీప్ రెడ్డి మాట్లాడుతూ రాబోవు రోజుల్లో గ్రామ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో పూర్ణచందర్ రెడ్డి,స్థానిక ఎంపిటిసి నెమ్మది యాకయ్య,శ్రీను,విజయ్,శేఖర్,సోమేశ్,ముత్తు,సందీప్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన డాటా ఎంట్రీని పరిశీలించిన ఎంపిడిఓ ముజఫరోద్దీన్

**కంగ్టి, జనవరి 08, మన సాక్షి:-**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో ప్రజా పాలన డాటా ఎంట్రీ కార్యక్రమాన్ని ఎంపిడిఓ ముజఫరోద్దీన్ సోమవారం పరిశీలించారు. మండల వ్యాప్తంగా గత నెల 28 నుండి జనవరి 6 వరకు నిర్వహించిన ప్రజాపాలనలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన అధికారులు డాటా ఎంట్రీ నిర్వహిస్తున్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గదిలో మండలానికి సంబంధించి డేటా ఎంట్రీ నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ తెలిపారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.